నేటి కందం- నేటికి అందం

మేలుగ భారత మహిళలు
చాలగ సాధన మొనర్చి సాహస మొప్పన్
శ్రీలంకను క్రికెటులో
తెలికగా నోడగొట్టి తెచ్చిరి కప్పున్ !!

(శ్రీలంకమీద భారత మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించింది ..)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం
తెలుగు దినపత్రిక

website:www.netinijam.com
ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433
E-mail:netinijam93@gmail.com

చురక

రెండేళ్లుగా మౌనం
రాజుకున్న ఫలితం
కారు బాసు అయేనంటా
కదిలి పోరు జ్వలితం.
సర్కారును తోలు తీయ
సాగునంటా ఇంక ఘనం
మాటల మంత్రాలు నమ్మి
మల్ల దగ్గరవునా జనం



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ మంగళవారం 23-12-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:110 పేజీలు:6 వెల: రూ.1/-

## కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలే..ఉత్తమ్ కుమార్ రెడ్డి



కరీంనగర్, డిసెంబర్ 22: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌వెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

ఇవాళ(సోమవారం)పెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యత లేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

### హరీశ్‌రావు పేరు మార్చుకో..

'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా.. హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

### ఎస్ఎల్‌బీసీ ఎందుకు పూర్తి చేయలేదు..

'పాలమూరు, డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు. కేసీఆర్, హరీశ్‌రావు బరితెగించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ అప్పులు తీర్చడానికి మా ప్రభుత్వం ఏడాదికి రూ.16 వేల కోట్లు కడుతుంది. కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. సిగ్గులేకుండా మళ్లీ ఇప్పుడు కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడుతున్నారు. 45 టీఎంసీల లేఖ కొత్తది కాదు... బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న దానినే మేము లేఖలో రాశాం. 90 టీఎంసీలను గతంలో కేసీఆరే డివైడ్ చేసి 45టీఎంసీలుగా చేశారు. పాలమూరుకు ఇప్పటికీ పూర్తిగా పర్యావరణ అనుమతులు రాలేదు. పదేళ్ల పాటు పాలమూరు పూర్తి చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసింది కేసీఆరే. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90శాతం పనులు పూర్తి అయితే... ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఎందుకు ఇవ్వలేదు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

## అటవీ భూముల ఆక్రమణ.. సుమోటో కేసుగా స్వీకరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:ఉత్తరాఖండ్‌లో భారీ స్థాయిలో అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఆ అంశంపై దాఖలైన పిటీషన్‌ను ఇవాళ సుప్రీంకోర్టు స్వీకరించింది. అటవీ భూముల్ని ఆక్రమిస్తుంటే, స్థానిక రాష్ట్ర ప్రభుత్వం మూగ ప్రేక్షకుడిలా కూర్చున్నదని సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. అటవీ భూముల ఆక్రమణ కేసును సుమోటోగా స్వీకరిస్తున్నట్లు కోర్టు చెప్పింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌ను విచారించింది. ఎంక్వైరీ కమిటీ వేసి, ఆ రిపోర్టును సమర్పించాలని ఉత్తరాఖండ్ చీఫ్ సెక్రటరీని ధర్మాసనం ఆదేశించింది.

కండ్ల ముందే అటవీ భూమిని లాగేసుకుంటుంటే, ఉత్తరాఖండ్ అధికారులు మూగ ప్రేక్షకుల్లా ఉండడం షాక్‌కు గురి చేస్తున్నదని, అందుకే దీన్ని సుమోటో కేసుగా స్వీకరిస్తున్నట్లు కోర్టు చెప్పింది. చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ కన్జర్వేషన్ సెక్రటరీ నివేదిక ఇచ్చే వరకు థార్డ్ పార్టీ ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దు అని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. నివాసిత ఇండ్ల మినహా ఖాళీ భూములను అటవీశాఖ తమ ఆధీనంలోకి తీసుకోవాలని కోర్టు తన ఆదేశాల్లో వెల్లడించింది. అనితా ఖండ్వాల్ దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు వాదనలు చేపట్టింది.

## కేసీఆర్‌ది అంతా నటనే: మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్, డిసెంబర్ 22: బీఆర్ఎస్ బలహీనమైందని కేసీఆర్‌కు అర్థమైందని.. పార్టీని కాపాడుకోవడానికే మాజీ సీఎం బయటకు వచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మాట్లాడుతూ... కొడుకు, అల్లుడు వల్ల పార్టీ దిగజారుతోందని కేసీఆర్ భావించారని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదనేది అబద్ధమన్నారు. కేసీఆర్ ముందు చేసే పని వెనక, వెనక చేసే పని ముందు చేశారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ కోసం కాదు తాగునీటి కోసమే అని.. సుప్రీం కోర్టులో కేసీఆర్ ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు.

కేసీఆర్ నీళ్ల విషయంలో అనేక తప్పిదాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను వాడుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. బీజేపీ ప్రతి అడుగులో బీఆర్ఎస్ తోడుగా ఉందని ఆరోపించారు. జగన్ దగ్గరకు వెళ్ళి రాయలసీమను రతనాల సీమగా చేస్తానని కేసీఆర్ అన్నారని.. నీటి హక్కులను సాధించకపోవడంలో వైఫల్యం కేసీఆర్ దే అని వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టులపై ప్రేమ ఉన్నట్టు కేసీఆర్ నటిస్తున్నారని మంత్రి విమర్శలు గుప్పించారు.

యూరియాపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. యూరియా కొరతకు కేంద్రమే కారణమన్నారు. సప్లయ్ లేనప్పుడు డిమాండ్ ఎక్కువ అవుతుందని తెలిపారు. ఉన్న యూరియాను సక్రమంగా ఇవ్వాలనుకోవడం తమ తప్పా అని ప్రశ్నించారు. రైతులు లైన్లో ఉండడం చూడలేకనే ప్రత్యామ్నాయ వ్యవస్థ తెస్తున్నామన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ఎందుకు తెరిపించలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు.

## బేగంపేటలోని కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా మరో ప్రపంచ రికార్డు




హైదరాబాద్ డిసెంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బేగంపేటలోని కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా మరో ప్రపంచ రికార్డుకు సిద్ధమైంది. ఇప్పటికే ఐదు 5 రికార్డులు సాధించిన సంస్థ ఇప్పుడు మరో రికార్డు పై దృష్టి పెట్టింది. పూర్వ కాలం మన తాతలు ముత్తాతలు తయారు చేసిన సంప్రదాయ వంటకాలను నేటి తరం విద్యార్థులు తయారుచేసి ఔరా అనిపించారు. కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన వంటకాలు మాత్రమే కాదు...దేశములోని వివిధ రాష్ట్రాలలో ఉన్న ప్రసిద్ధి వంటకాలను తయారు చేశారు. క్రిస్మస్ సందర్భంగా పరంపరగాట పాక కళ పేరుతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 104 వంటకాలను, 104 మంది విద్యార్థులు విద్యార్థులు తయారు చేయడం విశేషం. ఆ రోజుల్లో ఏ విధంగా వంటకాలు తయారు చేశారో... ఆ విధంగానే చేయడం మరో విశేషం.ఇందులో ఎలాంటి గ్యాస్ స్టవ్ వినియోగించకుండా ....కేవలం కట్టెల పొయ్యి, పొట్టు పొయ్యి మట్టి పోయి ఇసుక తో వంట చేయడం.... ఇలా అనాడు మన పూర్వీకులు చేసిన విధానం మన కళ్ళముందు ప్రత్యక్షంగా చూపించారు. ఇలా ఇప్పటి వరకు ప్రపంచంలో ఒకేసారి వందకు పైన... .ఏకకాలంలో వందమంది కి పైగా వంటకాలను చేయలేదని కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ సుధాకర్ రావు తెలిపారు. మన పూర్వీకులు ఆయిల్ లేకుండానే వంటకాలను అద్భుతంగా తయారు చేశారని... ఆనాటి ఆ వంటకాలను నేటి యువతరం రీసెర్చ్ చేసి తయారు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇప్పటికే పలు రికార్డులు వచ్చాయని....ఈ రికార్డు సైతం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలకు చెందిన చెఫ్ మాస్టర్స్ తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలను విధానాన్ని చూసి విద్యార్థులను అభినందించారు.

## ముగిసిన భారత రాష్ట్రపతి హైదరాబాద్ శీతాకాల పర్యటన...

### -గవర్నర్ , ముఖ్యమంత్రి వీడ్కోలు

హైదరాబాద్ డిసెంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్););భారత రాష్ట్రపతి హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో తాజాగా విద్యార్థి నాయకులపై దాడి..



ఢాకా డిసెంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బంగ్లాదేశ్ లో విద్యార్థి నాయకులపై దాడి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాల్పుల్లో గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థి, తిరుగుబాటు నాయకుడు, భారత్ వ్యతిరేక వ్యాఖ్యలు చేసే షరీఫ్ ఉస్మాన్ హాది (32) మరణించిన విషయం తెలిసిందే. తాజాగా మరో విద్యార్థి నాయకుడిపై దాడి జరిగింది. నేషనల్ సిటిజన్ పార్టీ నేత మొతలేబ్ పై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో సిక్దర్ తల ఎడవైపు తుపాకీ తూటా దూసుకెళ్లింది దీంతో అతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు చికిత్స పొందుతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.కాగా, హాది మరణించడంతో ఆ దేశంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. నిరసనకారులు వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నారు. నిరసనకారులు గురు, శుక్రవారాల్లో దేశంలో పలుచోట్ల నిరసనలు చేపట్టడంతో హింస, విధ్వంసం చోటు చేసుకుంది. అల్లర్లలో ఒక హిందువు హత్యకు గురి కాగా, పలువురు నిరసనకారులు, పౌరులు గాయపడ్డారు. ప్రస్తుతం ఆ దేశంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ మరో విద్యార్థి నాయకుడిపై దాడి ఆందోళన కలిగిస్తోంది.

## ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్

హైదరాబాద్, డిసెంబర్ 22: రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. తాజాగా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్ సంఘటన కలకలం రేపింది. యూనివర్సిటీ హాస్టల్‌లో భోజనం చేసిన అనంతరం దాదాపు 25 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైనట్టు తెలిసింది.

ఆహారం కలుషితం కావడంతో విద్యార్థులు డీహైడ్రేషన్, వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు సమాచారం. పరిస్థితి విషమించడంతో యూనివర్సిటీ సిబ్బంది వెంటనే స్పందించి బాధిత విద్యార్థులను చికిత్స నిమిత్తం రాజేంద్రనగర్‌తో పాటు సమీప ప్రాంతాల్లోని పలు హాస్పిటల్స్‌కు తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్లు తెలిసింది.

## వారికి గుడ్‌న్యూస్ చెప్పిన ప్రభుత్వం

హైదరాబాద్, డిసెంబర్ 22:డీఏ పెంపు ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆమోదం తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులందరికీ డీఏ వర్తిస్తుంది.

విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 17.651 శాతం డీఏను ఖరారు చేసింది. 2025 , జూలై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు కానుంది. డీఏ పెంపు ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆమోదం తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులందరికీ డీఏ వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మొత్తం 71,387 మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. అంతేకాకుండా విద్యుత్ సంస్థలపై నెలకు 9.39 కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారం పడనుంది.

## వేణుగోపాల చారిని కలిసిన హ్యూమన్ రైట్స్ నేషనల్ పొలిటికల్ చైర్మన్ వీరబొమ్మ రమేష్

హైదరాబాద్ డిసెంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మాజీ కేంద్ర విద్యుత్ మరియు సాంప్రదాయేతర ఇంధన శాఖ మంత్రిగా మరియు వ్యవసాయ మంత్రి సముద్రాల వేణుగోపాల చారిని హ్యూమన్ రైట్స్ నేషనల్ పొలిటికల్ చైర్మన్ వీరబొమ్మ రమేష్ సోమవారం ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ శ్రీధర్ తో కలిసి వేణుగోపాల చారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.వవ సందర్భంగా ఆయనను శాలువాతో ఘననగా సత్కరించారు.

## సమాజంలో ఉన్న వ్యవస్థలో మార్పు రావాలి

### -ప్రజాపాలన, పరివార్తన అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తలు

హైదరాబాద్ డిసెంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రజాపాలన, పరివార్తన అనే అంశం పై ఆచార్య డి ఎమ్ రవిప్రసాద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం తన కార్యాలయం లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రొఫెసర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న విభేదాల కారణంగా మనం వెనుక పడి ఉన్నామని, కాగా ప్రజలు పాలకులను నిలదీసినపుడే వారిలో చలనం వస్తుందని అన్నారు. అనంతరం ఆచార్య రవిప్రసాద్ మాట్లాడుతూ ముందుగా సమాజంలో ఉన్న వ్యవస్థ లో మార్పు రావాలి, ప్రతి ఒక్కరు సమాజం కొరకు,, మన భవిష్యత్ కొరకు ఎం చేయాలి అనే ఆలోచన ఉన్నపుడే మార్పు వస్తుంది. అనంతరం ఆచార్య రవిప్రసాద్ రచించిన ప్రేమపురాణం అనే పుస్తకాని అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకుడు, సామాజిక వేత్త కాషామొల్ల కృష్ణ మాట్లాడుతూ సమాజం లో వస్తున్న కుల తత్వ, విభేదాల వల్ల మార్పు రాదు, సృష్టి లో ప్రధానమైన పాత్ర ప్రేమ అనే పదం దీన్ని మనం ఎంత పొగిడిన తక్కువే ఆచార్య రవిప్రసాద్ రచించిన ప్రేమపురాణం అనే పుస్తకం వల్ల జనాలో మార్పు తప్పక వస్తుందన్నారు.

## రైస్ మిల్లులో దారుణం.. లోపలికి చొరబడిన బీహార్ యువకులు..

న్యూఢిల్లీ, డిసెంబర్ 22: న్యూఢిల్లీ, డిసెంబర్ 22:మహిళ ఒంటరిగా కనిపిస్తే చాలు... కామాంధులు రెచ్చిపోతున్నారు. వయసుతో సంబంధం లేకుండా వారిపై దారుణానికి పాల్పడుతున్నారు. ఎన్ని కఠిన శిక్షలు అమలు చేస్తున్నా కూడా ఇలాంటి అకృత్యాలు ఆగడం లేదు. నిత్యం ఎక్కడో చోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా, మహబూబాబాద్‌లో దారుణం చోటు చేసుకుంది. రైస్ మిల్లులో పని చేస్తున్న మహిళపై బీహార్‌కు చెందిన యువకులు అసభ్యకరంగా ప్రవర్తించారు. చివరకు ఏమైందంటే..

తెలంగాణ మహబూబాబాద్ ఇనుగుర్తి మండల పరిధిలోని ఓ రైస్ మిల్లులో దారుణం చోటు చేసుకుంది. ఓ మహిళ రైస్ మిల్లులో పని చేస్తుంటుంది. అయితే ఇటీవల సదరు మహిళ మిల్లులో పని చేస్తుండగా.. బీహార్‌కు చెందిన ఇద్దరు యువకులు ఆమెపై కన్నేశారు. ఒంటరిగా ఉన్న సమయంలో రైస్ మిల్‌లోకి చొరబడి ఆమెపై అత్యాచార యత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా షాకైన ఆ మహిళ తీవ్రంగా ప్రతిఘటించింది.

ఎలాగోలా వారి నుంచి తప్పించుకుని స్థానికులకు విషయం తెలియజేసింది.



# అన్నదాత సుఖీభవ

## (23 డిసెంబర్ : "రైతు దినోత్సవం" సందర్భంగా)

మట్టిని ఆహారంగా మార్చగల నైపుణ్యం రైతులకు మాత్రమే స్వంతమని మనకు తెలుసు. రైతు తన చెమటను అన్నంగా మార్చగల నేర్పరి. అన్నదాతగా పేరొంది, తను ఆకలితో ఉన్నా లోక ఆకలి తీర్చగల త్యాగశీలి కర్షకుడు. కర్షకుడి కడుపు మాడితే దేశానికదే శాపం. రైతుకు విశ్రాంతి లేదు. సాగుబడి కొనసాగుతేనే పల్లెంలోకి పలు రుచుల ఆహార పదార్థాలు చేరుతాయి. దేశానికి వెన్నెముక తానే అయినా తన వెన్నెముక అప్పుల కుప్పలు మోయలేక బక్కచిక్కి వంగి పోతుంది. దేశ ఆర్థికాభివృద్ధి హలధారి చేతలతో రచించబడుతున్నది. రైతు ఆనందమే దేశ సౌభాగ్యం. రైతుకు చేయూతనివ్వని ప్రభుత్వం నిరాదరణకు గురవుతుందని చరిత్ర రుజువు చేస్తున్నది. నాగలికి విశ్రాంతి ఇస్తే దేశం అన్నం కోసం అలమటిస్తుంది. అతివృష్టి, అనావృష్టి విపత్తుల్లో నసిగిపోయే ఏకైక జీవి రైతు మాత్రమే.

దేశ రైతుల్లో 80 శాతం చిన్న, సన్నకారు రైతులే:

దేశవ్యాప్తంగా దాదాపు 150 మిలియన్ల రైతులు ఉన్నారని, 55 శాతం ప్రజలు వ్యావసాయ రంగం కేంద్రంగా జీవితాలను గడుపుతున్నారని తెలుస్తున్నది. భారతంలోకి యూపీలో రైతాంగం అత్యధికంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రైతుల్లో దాదాపు 80 శాతం మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నప్పటికీ, వారి అధీనంలో 47 శాతం సాగు నేల మాత్రమే ఉందని తెలుస్తున్నది. గత మూడు దశాబ్దాల్లో భారతదేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడానికి ఏకైక కారణం మన రైతన్నల శ్రమశ్వేదమే అని మరిచి పోరాదు. దేశవ్యాప్తంగా దాదాపు 51.09 శాతం వరకు (394 మిలియన్ ఎకరాలు) నేల వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నది. దేశంలోని మొత్తంలో వ్యవసాయ రంగంలో 46 శాతం శ్రమ జీవులు లేదా వర్క్ ఫోర్స్ పని చేస్తున్నారు.

కిసాన్ దినోత్సవం-2025 ఇతివృత్తం:

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ హలధారి శ్రేయస్సును కోరుతూ పలు రైతుల హిత పాలసీలను తీసుకువచ్చిన భారత 5వ మాజీ ప్రధానమంత్రి (1979-80) చౌదరీ చరణ్‌సింగ్ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా "రైతు లేదా కిసాన్ లేదా ఫార్మర్స్ దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది. రైతు దినం-2025 ఇతివృత్తంగా "దేశ సుస్థిరాభివృద్ధికి రైతులను బలోపేతం చేద్దాం" అనబడేఅంశాన్ని తీసుకున్నారు. వ్యవసాయ రంగంతో సాంకేతికలను అనుసంధానం చేస్తూ, రైతు సమస్యలకు పరిష్కారాలు చూపుతూ, రైతు హిత పాలసీలకు పదును పెడుతూ, కర్షకుడి వెతలకు వీలయినంత విరామమిస్తూ హలధారి కుటుంబంలో సంతోష హరివిల్లులు విరిసే విధంగా మన పథకాల రచన జరగాలి. ప్రతి ఒక్కరు రైతుకు మన మనసుల్లో కృతజ్ఞతాభావాన్ని నింపుకోవాలి.

గ్రామాభివృద్ధి అంటేనే రైతుల శ్రేయస్సు:

గ్రామాభివృద్ధి అంటేనే రైతు సంతోషం అని తెలుసుకోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు బలోపేతం అయినపుడే దేశాభివృద్ధి పరుగులు పెడుతుంది. వ్యవసాయం ద్వారా ఆర్థికాభివృద్ధి, గ్రామీణాభివృద్ధికి ఊతం ఇవ్వడం, సుస్థిర సాగు పద్ధతులను ఆచరించడం, రైతు కష్టాన్ని మనస్ఫూర్తిగా గుర్తించడం, ఆదర్శ రైతులను గుర్తించి కృతజ్ఞతగా పూర్వకంగా సన్మానించడం లాంటి అంశాలను రైతు దినోత్సవ వేదికల్లో చర్చించడం జరగాలి. సాగుబడి సరళీకరణకు ప్రభుత్వ ప్రభుత్వేతర యంత్రాంగాలు కృషి చేయాలి. రైతు కేంద్రంగా పలు వృత్తుల ప్రజలు తమ జీవితాలను గడుపుతారని మరువరాదు.

చిన్న సన్నకారు రైతుల పక్షపాతి చౌదరీ చరణ్ సింగ్:

23 డిసెంబర్ 1902న మీరట్ జిల్లాలో జన్మించిన చౌదరీ చరణ్ సింగ్ ఆగ్రా యూనివర్సిటీలో పిజీ పూర్తి చేశారు. యూపీ అసెంబ్లీలో ఎంఎల్ఏగా, యూపీ రాష్ట్ర కెబినెట్ మంత్రిగా, యూపీ ముఖ్య మంత్రిగా, జనతా పార్టీ ద్వారా ప్రధాన మంత్రిగా సేవలు అందించారు. తన జీవితకాలంలో భూ సంస్కరణలు, జమిందారీ విధాన రద్దు, పేదరిక నిర్మూలనకు సాగుకు మెరుగు పరచడం, సాగు చేసిన వారికే భూహక్కుల కల్పన లాంటి పలు కర్షక హిత పాలసీలను తీసుకు వచ్చి అమలు చేయడానికి కృషి చేశారు.

భారత దేశం ఆహార ధాన్యాలతో నిండి ఉన్నప్పటికీ అన్నదాత కుటుంబాలు మాత్రం రెండు పూటల తినడానికి అన్నం కరువు అవుతున్న వేళ కర్షకుల కుటుంబ శ్రేయస్సు మన నిత్య నినాదంగా వారి అభ్యున్నతికి పునాదులు వేద్దాం. చిన్న సన్నకారు రైతుల పక్షపాతిగా పేరొందిన చరణ్ సింగ్ జీవిత లక్ష్యాలను అర్థం చేసుకొని, రైతు రాజ్య స్థాపనకు ప్రతిన బూనుదాం, సాగు రైతు సంతోషానికి కారణమవుదాం.

- ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఆధునికత, ఆధ్యాత్మికత సమ్మేళనమే

## మన నాగరికతకు అతిపెద్ద బలం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




న్యూఢిల్లీ, డిసెంబర్ 22:బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో నేడు (డిసెంబర్ 20, 2025) నిర్వహించిన "భారతదేశ శాశ్వత జ్ఞానం: శాంతి, ప్రగతికి మార్గాలు" అంశంపై జరిగిన సదస్సును ఉద్దేశించి భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రపంచ సమాజం అనేక మార్పులకు లోనవుతోందని అన్నారు. ఈ మార్పులతో పాటు మనమూ మానసిక ఆరోగ్య సమస్యలు, సామాజిక సంఘర్షణలు, పర్యావరణ అసమతుల్యత, మానవీయ విలువల క్షీణత వంటి అనేక తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ సదస్సు కోసం ఎంచుకున్న అంశం చాలా సందర్భోచితంగా ఉందని ఆమె అన్నారు. కేవలం భౌతిక అభివృద్ధి మాత్రమే సంతోషాన్ని, శాంతిని తీసుకురాదని మనం గుర్తుంచుకోవాలని సూచించారు. అంతర్గత స్థిరత్వం, భావోద్వేగ మేధస్సు, విలువలతో కూడిన జీవన విధానం అత్యంత అవసరమని తెలిపారు. భారతీయ పురాతన ఋషి సంప్రదాయం మనకు సత్యం, అహింస, శాంతియుత సహజీవనం అనే సందేశాన్ని ఇచ్చిందని రాష్ట్రపతి పేర్కొన్నారు. మన ఆధ్యాత్మిక వారసత్వం ప్రపంచం ఎదుర్కొంటున్న మానసిక, నైతిక, పర్యావరణ సమస్యలకు పరిష్కారాలను చూపుతుందని ఆమె అన్నారు. ఆధునికత, ఆధ్యాత్మికత సమ్మేళనమే మన నాగరికతకు ఉన్న అతిపెద్ద బలం. వసుధైక కుటుంబకం అనే భావన ప్రపంచమంతటినీ ఒకే కుటుంబంగా భావించే ఆలోచనని, ఇది నేటి ప్రపంచ శాంతికి అత్యంత అవసరమని ఆమె తెలిపారు.

సామాజిక ఐక్యతకు, జాతీయ ప్రగతికి ఆధ్యాత్మికత ఒక బలమైన పునాదిగా పనిచేస్తుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఒక వ్యక్తి మానసిక స్థిరత్వం, నైతిక విలువలు, ఆత్మ నియంత్రణను పెంపొందించుకున్నప్పుడు, వారి ప్రవర్తన సమాజంలో క్రమశిక్షణ, సహనం, సహకారాన్ని పెంపొందిస్తుందని ఆమె వివరించారు. ఆధ్యాత్మిక చైతన్యంతో స్ఫూర్తి పొందిన ప్రజలు తమ బాధ్యతలపై అవగాహన కలిగి ఉంటారని, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేస్తారని ఆమె అన్నారు. అటువంటి వ్యక్తులు దేశ నిర్మాణంలో కూడా చురుకైన సహకారాన్ని అందిస్తారని అన్నారు.

దశాబ్దాలుగా బ్రహ్మకుమారీస్ సంస్థ భారతీయ విలువలను వివిధ దేశాలకు విస్తరింపజేయడంపై రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలలో శాంతి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం ద్వారా ఈ సంస్థ సమాజం నైతిక, భావోద్వేగ నిర్మాణాన్ని బలోపేతం చేస్తోందని కొనియాడారు. ఈ విధంగా దేశ నిర్మాణంలో బ్రహ్మకుమారీస్ సంస్థ గణనీయమైన సహకారాన్ని అందిస్తోందని ఆమె పేర్కొన్నారు.

# తెలంగాణలోని కన్హా శాంతి వనంలో జరిగిన ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉపరాష్ట్రపతి శ్రీ సీ.పీ. రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:తెలంగాణలోని కన్హా శాంతి వనంలో ఈ రోజు జరిగిన ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి శ్రీ సీ.పీ. రాధాకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ప్రసంగిస్తూ మనశ్శాంతి, భావోద్వేగ శ్రేయస్సు, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడంలో ధ్యానం ఔచిత్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు.

ధ్యానం అనేది సాంస్కృతిక, భౌగోళిక, మతపరమైన సరిహద్దులను అధిగమించే సార్వత్రిక అభ్యాసమని ఉపరాష్ట్రపతి వ్యాఖ్యానించారు. మానసిక స్పష్టత, భావోద్వేగ స్థిరత్వం, అంతర్గత పరివర్తనకు మార్గంగా ధ్యానాన్ని ఆయన అభివర్ణించారు. ఆధునిక జీవితంలో ధ్యానానికి పెరుగుతున్న ప్రాముఖ్యతను గుర్తించడం కోసం ప్రపంచ ధ్యాన దినోత్సవం ఒక అవకాశాన్ని అందిస్తుందని శ్రీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

ప్రపంచ ధ్యాన దినోత్సవంగా డిసెంబర్ 21వ తేదీని ప్రకటించిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానానికి మద్దతును కూడగట్టడంలో భారత్ పాత్రను ఉపరాష్ట్రపతి గుర్తుచేసుకున్నారు. మానసిక శ్రేయస్సు, ఆధ్యాత్మిక వృద్ధిని ప్రోత్సహించడంలో ధ్యానశక్తికి ప్రపంచవ్యాప్త గుర్తింపుగా ఈ నిర్ణయాన్ని ఆయన అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా ధ్యాన సాధనను వ్యాప్తి చేయడంలో దాజీ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. శతాబ్దాల నాటి ధ్యానం, యోగా, ఆధ్యాత్మిక అన్వేషణ సాంప్రదాయాలతో భారత్ ప్రపంచానికి శాశ్వత జ్ఞానాన్ని అందిస్తూనే ఉందని శ్రీ రాధాకృష్ణన్ తెలిపారు.

భారత నాగరిక వారసత్వాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ... దేశంలో ధ్యానంను చాలా కాలంగా మనస్సు, ఆత్మలకు సంబంధించిన పురాతన శాస్త్రంగా పరిగణిస్తున్నామని తెలిపారు. మునులు, మహర్షులు ధ్యానాన్ని ఆచరిస్తూనే భావి తరాలకూ అందించారని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు. భగవద్గీత, తమిళ ఆధ్యాత్మిక గ్రంథం తిరుమంతిరం బోధనలు ధ్యానం ద్వారా మనస్సుపై నియంత్రణ సాధించడం, మనశ్శాంతి, స్వీయ-సాక్షాత్కారం, నైతిక జీవనానికి మార్గదర్శనం చేస్తాయని ఆయన వివరించారు.

వికసిత్ భారత్ఏ2047 దిశగా సాగుతున్న మన ప్రయాణంలో ధ్యానం కీలక పాత్ర పోషిస్తోందని ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు. దేశ అభివృద్ధిలో ఆర్థిక పురోగతి మాత్రమే కాకుండా భావోద్వేగ శ్రేయస్సు, ఆధ్యాత్మిక అభ్యున్నతీ భాగంగా ఉంటుందనీ... శాంతియుత, సమర్థ, కరుణామయ సమాజాన్ని నిర్మించడంలో ధ్యానం గణనీయంగా దోహదపడుతుందని ఆయన అన్నారు. మిషన్ లైఫ్ దార్శనికతను ప్రస్తావిస్తూ... స్థిరమైన జీవనానికి అవసరమైన బుద్ధి, బాధ్యత, ప్రకృతితో సామరస్యం వంటి విలువలను ధ్యానం పెంపొందిస్తుందని ఉపరాష్ట్రపతి తెలిపారు. పర్యావరణపరంగా బాధ్యతాయుతమైన పద్ధతులను అవలంబించి, సమగ్ర శ్రేయస్సును ప్రోత్సహిస్తున్న కన్హా శాంతి వనం నిర్వాహకులను ఆయన అభినందించారు. పౌరులు దైనందిన జీవితాన్ని ధ్యానంతో అనుసంధానించాలని పిలుపునిస్తూ.... వ్యక్తులు, కుటుంబాలు, సమాజాలు మానసిక శాంతి, సమతుల్యత, సామరస్యాన్ని ప్రోత్సహించే పద్ధతులను స్వీకరించేలా భవిష్యత్ తరాలను ప్రోత్సహిస్తూ, వారిని ఆదర్శ మార్గంలో నడిపించాలని శ్రీ రాధాకృష్ణన్ కోరారు. తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ ప్రభుత్వ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు, హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన కేంద్ర ఆధ్యాత్మిక మార్గదర్శి దాజీ కమలేష్ డి. పటేల్, ఇతర ప్రముఖులు కన్హా శాంతి వనంలో జరిగిన ధ్యాన కార్యక్రమంలో వేలాది మందితో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లును ప్రస్తావిస్తూ రాసిన కథనాన్ని పంచుకున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లు లక్ష్యాలను వివరిస్తూ కేంద్రమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ రాసిన వ్యాసాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పంచుకున్నారు.

వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లు గ్రామీణ జీవనోపాధిని ఎలా మెరుగుపరుస్తుందో ఈ వ్యాసం వివరిస్తుంది. ఉపాధి హామీని బలోపేతం చేయడం, స్థానిక ప్రణాళికలను సమగ్రంగా చేర్చడం, కార్మికుల భద్రతను వ్యవసాయ ఉత్పాదకతతో సమతుల్యం చేయడం, వివిధ పథకాల సమన్వయం, క్షేత్రస్థాయి సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, పాలనను ఆధునీకరించడం వంటి అంశాల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించనుందని వ్యాసం పేర్కొంది. అలాగే ఈ బిల్లు సామాజిక రక్షణ నుంచి తిరోగమనం కాదని, దానికి కొత్త రూపాన్ని ఇవ్వడమేనని తెలిపింది.కేంద్ర మంత్రి రాసిన కథనానికి ప్రతిస్పందిస్తూ శ్రీ మోదీ ఇలా అన్నారు.

"కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ రాసిన ఈ అద్భుతమైన వ్యాసంలో.. వికసిత్ భారత్ - జీ రామ్ జీ బిల్లు ద్వారా గ్రామీణ జీవనోపాధిని ఎలా మార్చవచ్చో వివరించారు. ఉపాధి హామీని మెరుగుపరచడం, స్థానిక ప్రణాళికలను భాగం చేయడం, కార్మికుల భద్రతను వ్యవసాయ ఉత్పాదకతతో సమతుల్యం చేయడం, వివిధ పథకాలను అనుసంధానించడం, క్షేత్రస్థాయి సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, పాలనను ఆధునీకరించడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.

# పెరిగిన నేరాలు...



హైదరాబాద్, డిసెంబర్ 22: రాచకొండ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరంలో నేరాల సంఖ్య పెరిగిందని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. మొత్తం 26,852 కేసులు నమోదు కాగా, వాటిలో 21,056 పరిష్కరించబడ్డాయన్నారు. 78% డిస్పోసల్ రేటు నమోదు. 6,188 ముందస్తు అరెస్టులు, 3734 సైబర్ నేరాలు నమోదయ్యాయన్నారు. కనిపించే పోలీసింగ్, త్వరిత ప్రతిస్పందన, అనుమానిత షీట్ల ద్వారా పర్యవేక్షణ, సంభావ్య నేరస్థులను అరెస్టు చేయడం వల్ల ఆస్తి నేరాలు 15% తగ్గాయన్నారు.

4,121 ఔెచిలు అమలు చేయబడ్డాయన్నారు. జీరో-ఔెచి కమిషనరేట్ హోదాను సాధించాయన్నారు. 55 మంది నిందితుల్లో 31మందికి జీవిత ఖైదు విధించబడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందన్నారు. 12 కేసుల్లో 20 సంవత్సరాల జైలు శిక్ష విధించబడిందన్నారు. అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక సంచలనాత్మక హత్య కేసులో 17 మంది నిందితులను దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదు విధించారన్నారు. లోక్ అదాలత్‌ల ద్వారా 13,062 ఎఫ్ఐఆర్ కేసులు, 44,742 ఈ-పెట్టీ కేసుల పరిష్కారమయ్యాయన్నారు. ఔెఆఖూ కేసులలో, 20.01 కోట్ల విలువైన నిషిద్ధ వస్తువులను స్వాధీనం? 495 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇందులో తెలంగాణ-322, ఇతర రాష్ట్రాలు -172, ఇతర దేశం నుంచి ఒకరు ఉన్నారన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 227 ఔెఆఖూ అనుమానిత షీట్లను తెరిచారన్నారు.

చట్ట ఉల్లంఘనలకు సంబంధించి ఎనిమిది నేర ్ర ఎా ం గ౯ ఙ ా ల ు మూసివేయబడ్డాయన్నారు. సైబర్ మోసానికి గురైన బాధితులకు రూ.40.10 కోట్ల మొత్తాన్ని తిరిగి చెల్లించారన్నారు. రియల్ టైమ్ పర్యవేక్షణ కోసం 2,848 అఅుఎ కెమెరాలను కమాండ్-అండ్-కంట్రోల్ సిస్టమ్‌లో అనుసంధానించారన్నారు. పోక్సో, అత్యాచార బాధితులకు కౌన్సెలింగ్, మద్దతు అందించడానికి చిఖూ సరూర్‌నగర్‌లో భరోసా సెంటర్ ప్రారంభించబడిందన్నారు.

ప్రారంభించబడిన కమాండ్ ఉ కంట్రోల్ సెంటర్, రియల్ టైమ్ నిఘా కోసం 1,200 అఅుఎ కెమెరాలను అనుసంధానించే టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్ ఉందన్నారు. రౌడీ షీటర్లను సమాజ సేవ, ట్రాఫిక్ విధుల్లో పాల్గొనేలా చేయడం ద్వారా ఒక సంస్కరణ కా ౦ ౕ య ్ర క ౕ వ ా న ి ్ర ప్రారంభించారన్నారు. ఖీఋూఅ సహకారంతో మహిళా సాధికారత కోసం ఒక మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించింది, ఇందులో 24 కంపెనీలు పాల్గొన్నాయని, 2,800 మందికి పైగా హాజరైన వారిలో 2,323 మంది అభ్యర్థులు ఉపాధి పొందారన్నారు. అంతర్జాతీయ ఈవెంట్లలో విజయవంతమైన ప్రదర్శన తర్వాత, "గ్లోబల్ సమ్మిట్", మెస్సీ గోట్ ఫుట్‌బాల్ మ్యాచ్ సీఎం తో సహా అంతర్జాతీయ మీడియా నుండి ప్రశంసలు అందుకున్నాయని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు.

# సశస్త్ర సీమా బల్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దళ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దళానికి చెందిన సిబ్బందికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఎస్‌బీ అచంచలమైన అంకితభావం, అత్యున్నత సేవా సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి తెలిపారు. సరిహద్దు రక్షణలో వారి కర్తవ్య భావం దేశ భద్రతకు కీలకమని చెప్పారు. కఠినమైన భౌగోళిక ప్రాంతాల నుంచి సవాలుతో కూడిన కార్యాచరణ పరిస్థితుల వరకు.. ఎస్ఎస్‌బీ ఎల్లప్పుడూ అప్రమత్తంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

"సశస్త్ర సీమా బల్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా.. ఈ దళానికి చెందిన సిబ్బంది అందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఎస్ఎస్‌బీ ప్రదర్శించే అచంచలమైన అంకితభావం, అత్యున్నత సేవా సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. వారి కర్తవ్యం మన దేశ భద్రతకు అత్యంత కీలకం. సవాలుతో కూడిన భౌగోళిక ప్రాంతాల నుంచి క్లిష్టమైన కార్యాచరణ పరిస్థితుల వరకు.. ఎస్ఎస్‌బీ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది. వారు భవిష్యత్తులో చేపట్టబోయే ప్రయత్నాలన్నీ విజయవంతం కావాలని కోరుకుంటున్నాను".

# కలిసికట్టుగా జీవిద్దాం..

**-రాబోయే తరాలకు సాంప్రదాయాలను, సనాతన ధర్మాలను అందించాలి**

**-శివ యోగానంద సరస్వతి స్వామి**




నంద్యాల, డిసెంబర్ 22: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా హిందువులందరూ ఏకమై కలిసికట్టుగా ఉండాలని, రాబోయే తరాలకు హిందూ సంప్రదాయాలను సనాతన ధర్మాలను వివరించాలని పూజ స్వామీజీ శ్రీ శివ యోగానంద సరస్వతి స్వామి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంద సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. హిందువులందరూ ఏకమయ్యే దిశగా ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం విజయవంతమైందన్నారు. అధ్యక్షులు సిలివేరు వేణుగోపాల్, ఖండే శ్యాంసుందర్ లాల్, డాక్టర్ ఉదయ శంకర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రారంభించినప్పటి నుంచి ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని హిందూ సంఘటన కోసం ఇప్పటివరకు ప్రయత్నం చేస్తుందన్నారు. హిందుత్వం బలపడిందని, హిందువుగా జన్మించడం మన పూర్వజన్మ సుకృతమన్నారు. రాబోయే తరాలు హిందువులే భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్తారన్నారు. హిందుత్వం లేని భారతదేశాన్ని ఊహించలేమన్నారు. ప్రపంచంలోకెల్లా ఇతర సామ్రాజ్యాలపై దండెత్తని జాతి హిందూ జాతి అని గర్వంగా చెప్పగలమన్నారు. మన దేవీ దేవతలకు కూడా ఆయుధాలు కలిగి ఉంటారన్నారు.

ఈ కార్యక్రమంలో సుమారు మహిళలు పురుషులు 1700 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కాంప్లెక్స్ వాసులు దుదెల సురేష్ బాబు , కసెట్టి చంద్ర, సిరిగిరి బాలాజీ, కటకం శ్యాంప్రసాద్, ఎంవి చంద్రమౌళి, చింతలపల్లి వాసు, కె.వి రవికుమార్, పండ్లాపురం వసుమతి , డాక్టర్ మాధవి ,డాక్టర్ భార్గవ్వర్ధన్ రెడ్డి , సాత్విక్ రెడ్డి, రాయసం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కదంతొక్కిన మామిడి రైతులు



చిత్తూరు,డిసెంబర్ 20:మామిడి రైతుల హక్కుల సాధన కోసం చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమం సోమవారం ఘనంగా విజయవంతమైంది. వివిధ మండలాల నుంచి వందలాది మంది రైతులు అడ్డంకులను అధిగమించి కలెక్టరేట్‌కు చేరుకుని తమ గళాన్ని బలంగా వినిపించారు. మామిడి పరిశ్రమలు రైతులకు ఇవ్వాల్సిన ఎనిమిది రూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలి అన్న డిమాండ్ ఈ నిరసనకు కేంద్రబిందువుగా నిలిచింది.

మామిడి రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు మునీశ్వర్ రెడ్డి, కార్యదర్శి బంగారు మురళి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులకు చెల్లించాల్సిన బకాయిలను ఏడు నెలలుగా నిలిపివేయడం దుర్మార్గమని మండిపడ్డారు. కొత్త సీజన్ ప్రారంభానికి ముందే పెట్టుబడులు అవసరమయ్యే ఈ సమయంలో డబ్బులు ఇవ్వకపోవడం రైతులను అప్పుల ఊబిలోకి నెట్టడమేనని హెచ్చరించారు. ప్రభుత్వం 40 పరిశ్రమల పక్షమా, 40 వేల మామిడి రైతుల పక్షమా తేల్చుకోవాలని ప్రశ్నించారు. ఇప్పటికే ఇచ్చిన రెండు, మూడు, నాలుగు, ఐదు రూపాయల తర్వాత మిగిలిన మొత్తం కూడా తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

వచ్చే ఏడాది మే నెలలోనే గుజ్జు పరిశ్రమలు ప్రారంభించాలని, టేబుల్ రకాల మామిడికాయలను రైతులు నేరుగా విక్రయించుకునేందుకు పట్టణాల్లో ప్రభుత్వ ఏర్పాట్లు చేయాలని కోరారు. మామిడి అనుబంధ ఉత్పత్తుల తయారీకి కోల్డ్ స్టోరేజీలు, కుటీర పరిశ్రమలకు సహకారం అందించాలని వక్తలు సూచించారు. సీజన్ ముగిసిన తర్వాత మామిడి మండీల షెడ్లను రైతుల ఇళ్ల శుభకార్యాలకు, ఇతర పంటల ఒబ్బిడికి ఉచితంగా ఇవ్వాలన్నారు. కొమ్మ కత్తిరింపు, ఎరువులు, దున్నడం, మందుల పిచికారీ, కోత వంటి పనులను ఉపాధి హామీకి అనుసంధానం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ?గుజ్జు పరిశ్రమల వద్ద నిల్వ ఉన్న మామిడి పల్పును తిరుమల తిరుపతి దేవస్థానాలు, మధ్యాహ్న భోజనం, అంగన్వాడీలకు సరఫరా చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే నిల్వ సరుకు అమ్ముడుపోయి యాజమాన్యాలపై ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు.

రైతు సంఘం నాయకులు రామానాయుడు మాట్లాడుతూ గతంలో కలెక్టర్‌తో అనేకసార్లు చర్చించినా సమస్యలు పరిష్కారం కాలేదని, రైతుల కన్నీరు రాష్ట్రానికి మంచిది కాదని హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో రైతులే ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ శాంతియుత సమావేశాన్ని అడ్డుకోవడం, మైక్ పెట్టనివ్వకపోవడం, రైతులను చులకనగా మాట్లాడడం ఖండనీయమని అన్నారు. రైతుల సమస్యలను రాజకీయాలకతీతంగా పరిష్కరించాలని కోరారు. ఏఐటీయూసీ నాయకులు నాగరాజు మద్దతు ప్రకటించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఓబుల్ రాజు, జానపద వృత్తి కళాకారుల సంఘం అధ్యక్షుడు కె.ఎస్. రామచంద్రన్, ప్రధాన కార్యదర్శి రవి తదితరులు సంఘీభావం తెలిపారు. కే. సురేంద్రన్, సంజీవరెడ్డి, మునిరత్నం నాయుడు, ఉమాపతి నాయుడు, సందీప్, మోహన్ రెడ్డి, త్యాగరాజు రెడ్డి, భారతమ్మ, చెంగల్ రాయరెడ్డి, జయదేవయ్య, బెల్లంకొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

సమావేశం అనంతరం చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన కలెక్టర్ గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలతో త్వరలోనే చర్చలు జరిపి మామిడి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదే సందర్భంగా డి.డి. మధుసూదన్ రెడ్డి రైతుల వద్దకు వచ్చి వారి సందేశాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి 300 మందికి పైగా మామిడి రైతులు పాల్గొని తమ హక్కుల కోసం ఏకతాటిపై నిలిచారు. మామిడి రైతుల పోరాటం ప్రభుత్వంపై న్యాయమైన ఒత్తిడిగా నిలిచి, పరిష్కార దిశగా అడుగులు వేయాల్సిందేనని స్పష్టంగా చాటింది.

# ఉపాధి చట్టం నిర్వీర్యానికి కుట్ర

## –సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన, ర్యాలీ

అమరావతి, డిసెంబర్ 22:కూలీలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి నిర్వీరం చేస్తే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించుతామని సీపీఐ మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం రాప్తాడు మండల కేంద్రం నందు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీ. రామకృష్ణ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం తీవ్ర అన్యాయమన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందన్నారు.

పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీరం చేయా లో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను రాష్ట్రంలో ఉన్న కూటమి (ఎ౯ బ.౯ ౦ త౯ ౯ ౦) వ్యతిరేకించాలన్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్. చలపతి రాజు, కుల్లాయప్ప నాగరాజు, శేషమ్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# సార్.. ఆదుకోండి

**–చేతి వృత్తి, కుల సంఘాల నాయకులు వేడుకోలు**
**–నంద్యాల ప్రాజెక్టు టైగర్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయ ముట్టడి**
**–కర్నూలు– చిత్తూరు జాతీయ రహదారిపై బైఠాయింపు**
**–కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్, వాహనదారుల అవస్థలు**



నంద్యాల, డిసెంబర్ 22: నల్లమల అడవిలోని వస్తువులను అమ్ముకుంటూ జీవనాధారం పొందుతున్న మేదరి, ఎరుకలి, యానాది తదితర కులవృత్తిదారులపై అటవీ శాఖ అధికారులు దాడులు చేస్తూ కడుపు కొడుతున్నారని ఆందోళనకు దిగారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వెంటనే జోక్యం చేసుకొని ఆదుకోవాలని జాతీయ రహదారిపై ఇవాళ ధర్నా చేపట్టారు. అటవీ అధికారుల దాడులను అడ్డుకొని రక్షణ కల్పించాలని కోరారు.

జిల్లా కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ఉన్న రైతు నగరం వద్ద ఉన్న నంద్యాల జిల్లా టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయాన్ని పలు కుల, వృత్తి సంఘాల నాయకులు వందలాదిగా తరలివచ్చి ముట్టడించారు. పొట్టకూటి కోసం మేదర, ఎరుకలి, యానాది, చెంచు గిరిజనుల కుల వృత్తిగా కుటుంబానికి అవసరమయ్యే వెదురు చాటాలు, గంపలు, విసనకారాలు, చంద్రికలు అల్లుకుని జీవనం సాగించే మాపై అటవీ శాఖ అధికారులు నిరంతరం దాడులు చేస్తున్నారని, మా కుల వృత్తులను అంతం చేయాలని అటవీ అధికారులు పంతం కట్టుకుని ఉన్నారని ఆరోపించారు.

మహానంది మండలంలోని ఆర్ఎస్ గాజులపల్లి, గాజులపల్లి, మహానంది, అబ్బిపురం, ఆత్మకూరు మండలానికి చెందిన ఎరుకలి, వేదరి సంఘాల నాయకులు, బండి ఆత్మకూరు మండలం సంతజూటూరు, నారాయణపురం, సింగవరం, పెద్ద దేవలపురం, ఈర్నపాడు, జీసీ పాలెం మేదరి, ఎరుకలి, చెంచు కుల సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నంద్యాల జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అటవీ అధికారి స్పందించకపోవడంతో కర్నూలు– చిత్తూరు జాతీయ రహదారిపై గంట సేపు రాస్తారోకో చేయడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

ఫారెస్ట్ అధికారులు అక్రమంగా తీసుకుని వెళ్ళిన బొలెరో వాహనాల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని శిరివెళ్ల మండలం, పచ్చర్ల చెంచుగూడేనికి చెందిన చెంచులం, ఎప్పటి నుంచో పచ్చర్ల చెంచుగూడెంలో ఉంటూ అడవి మీద ఆధారపడి జీవిస్తున్నామన్నారు. మాకు పచ్చర్లలో చెంచులక్ష్మి బ్యాంబు కో–ఆపరేటివ్ సొసైటీ ఉందని, ఇప్పుడు అటవీ అధికారులు మూసివేశారని, మేము అడవి నుండి దోమతెర కట్టెలు, ముల్లు కర్రలు, పట్టుడు కర్రలు, పొరక కర్రలు, తెచ్చుకొని మనిషికి రెండు మోపులు ప్రకారం బయట ప్రాంతంలో అమ్ముకొని జీవనం సాగిస్తున్నామన్నారు.

అటవీ అధికారుల దాడుల వల్ల మేము అడవి నుంచి ఏమి తెచ్చుకోలేక జీవనం కష్టంగా ఉందని, మేము తెచ్చుకున్న ముల్లకర్రలు (బాంబూస్), దోమతెర కర్రలు (బాంబూస్), పొరక కర్రలు (బాంబూస్) లను తెచ్చుకుంటుంటే సంవత్సరం క్రితం 5 బొలెరో వాహనాలను పట్టుకున్నారన్నారు. గతంలో ఫారెస్ట్ ఆఫీసర్స్ పట్టుకున్న కట్టెలకు, బండ్లకు కాంపౌండు ఫీజు వేసి వదిలిపెట్టేవారన్నారు. ఈ మధ్య కాలంలో కూడా కొన్ని బండ్లకు కాంపౌండు చలానా వేసి వదిలిపెట్టినారని, మా బండ్లను మాత్రం వదిలిపెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నిరసనకు అధికార టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, బండి ఆత్మకూరు టీడీపీ సీనియర్ నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, మహానంది మండల బీజేపీ నాయకులు నాగేశ్వరరావు, ఆర్ఎస్ గాజులపల్లి సర్పంచ్ అస్లాం బాషా, గాజులపల్లి టీడీపీ నాయకురాలు శశికళ, పచ్చర్ల చెంచు లక్ష్మి కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సి. జమ్మన్న, సొసైటీ సీపి పుల్లయ్య, సభ్యులు ఎం. వెంకటేశ్వర్లు, కె. వెంకటరమణ, తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. నంద్యాల తాలూకా సీఐ ఈశ్వరయ్య, ట్రాఫిక్ సీఐ చాంద్ బాషా, టూ టౌన్ ఎస్ ఐ సురేష్ ఆధ్వర్యంలో అటవీ శాఖ ఫీల్డ్ డైరెక్టర్ కార్యాలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

చిత్తూరు, డిసెంబర్ 22: చిత్తూరు రూరల్ మండలం నరసింగరాయనిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహానుభావుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ధనంజయ ముఖ్య అతిథిగా పాల్గొని రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

# గౌహతిలో లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభించిన ప్రధాని

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:అస్సాంలో అనుసంధానత, ఆర్థిక విస్తరణ, ప్రపంచ స్థాయి గుర్తింపు దిశగా ఈ రోజు ఒక కీలక ఘట్టం నమోదైంది. గౌహతిలోని లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన మోదీ.. అస్సాం, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, పురోగతికి ఈ రోజు ఒక పండుగ వంటిదని అన్నారు. పురోగతి అనే వెలుగు ప్రజలకు చేరువైనప్పుడు జీవితంలోని ప్రతి మార్గం కొత్త శిఖరాలను తాకడం ప్రారంభిస్తుందని ఆయన చెప్పారు. అస్సాం మట్టితో తనకున్న గాఢమైన అనుబంధం, ఇక్కడి ప్రజల ప్రేమాభిమానాలు ముఖ్యంగా అస్సాం– ఈశాన్య ప్రాంత తల్లులు, సోదరీమణుల ఆత్మీయత తనకు స్ఫూర్తి నిస్తుందని.. ఈ ప్రాంత అభివృద్ధి కోసం సామూహిక సంకల్పాన్ని బలోపేతం చేస్తున్నాయని ప్రధాని వ్యాఖ్యానించారు. అస్సాం అభివృద్ధిలో ఈ రోజు మరో సరికొత్త అధ్యాయం నమోదైందని ఆయన పేర్కొన్నారు. భారతరత్న భూపెన్ హజారికా రాసిన పంక్తులను ఉటంకిస్తూ.. మహోన్నతమైన బ్రహ్మపుత్ర నదీ తీరాలు ప్రకాశిస్తాయని, చీకటి గోడలన్నీ బద్దలవుతాయని ఎందుకంటే ఇది దేశానికి ఉన్న దృఢ సంకల్పం, పవిత్ర ప్రతిజ్ఞ అని పేర్కొన్నారు.

భూపెన్ హజారికా పంక్తులు కేవలం ఒక పాట మాత్రమే కాదన్న ప్రధాని.. ఇవి అస్సాంను ప్రేమించే ప్రతి గొప్ప ఆత్మకు ఉన్న పవిత్ర సంకల్పమని, నేడు ఆ సంకల్పం నెరవేరుతోందని వ్యాఖ్యానించారు. బ్రహ్మపుత్ర నది మహోన్నత ప్రవాహం ఎన్నటికీ ఆగనట్లే కేంద్ర రాష్ట్రాల్లోని తమ ప్రభుత్వాల హయాంలో అస్సాం అభివృద్ధి ప్రవాహం నిరంతరాయంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ ప్రారంభోత్సవం ఈ నిబద్ధతకు నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ కొత్త టెర్మినల్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా అస్సాంతో పాటు దేశ ప్రజలకు ఆయన అభినందనలు తెలియజేశారు.

అస్సాం మొదటి ముఖ్యమంత్రి, రాష్ట్రానికి గర్వకారణమైన గోపీనాథ్ బోర్డోలోయ్ విగ్రహాన్ని కొద్దిసేపటి క్రితమే ఆవిష్కరించే భాగ్యం కలిగిందని ప్రధానమంత్రి అన్నారు. అస్సాం అస్తిత్వం, భవిష్యత్తు, ప్రయోజనాల విషయంలో శ్రీ బోర్డోలోయ్ ఎన్నడూ రాజీ పడలేదన్న ప్రధాని.. ఆయన విగ్రహం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని, వారిలో అస్సాం పట్ల గాఢమైన గర్వాన్ని నింపుతుందని ప్రధానంగా చెప్పారు.

”ఏ రాష్ట్రానికైనా కొత్త అవకాశాలకు ఆధునిక విమానాశ్రయ, అధునాతన అనుసంధాన మౌలిక సదుపాయాలు ద్వారాలుగా పనిచేస్తాయి. ప్రజలలో పెరుగుతున్న విశ్వాసం, నమ్మకానికి ఇవి స్తంభాలుగా నిలుస్తాయి” అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. అస్సాంలో నిర్మితమౌతున్న అద్భుతమైన రహదారులు, విమానాశ్రయాలను ప్రజలు చూసినప్పుడు అస్సాంకు నిజమైన న్యాయం జరగడం ప్రారంభమైందని స్వయంగా అంగీకరిస్తున్నారని ఆయన అన్నారు. మునుపటి ప్రభుత్వాల ఎజెండాలో అస్సాం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి అనేది ఎన్నడూ లేదని ఆయన పేర్కొన్నారు. ఆ ప్రభుత్వాలలోని నాయకులు “అస్సాం, ఈశాన్య ప్రాంతాలకు అసలు ఎవరు వెళ్తారు?” అని అనేవారన్న ప్రధాని.. ఈ ప్రాంతంలో ఆధునిక విమానాశ్రయాలు, రహదారులు, మెరుగైన రైల్వేల అవసరం ఏముందని ప్రశ్నించేవారని గుర్తు చేశారు. ఇటువ ంటి ఆలోచనా ధోరణే దశాబ్దాల తరబడి ఈ మొత్తం ప్రాంతాన్ని ప్రతిపక్షాలు నిర్లక్ష్యం చేయడానికి కారణమైందని ప్రధానమంత్రి చెప్పారు.

ఆరు నుంచి ఏడు దశాబ్దాల కాలంలో ప్రతిపక్షాలు చేసిన తప్పులను తన నాయకత్వంలో ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నట్లు గుర్తు చేసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ.. ప్రతిపక్ష నాయకులు ఈశాన్య ప్రాంతాన్ని సందర్శించినా సందర్శించకపోయినా తాను ఈ ప్రాంతానికి వచ్చినప్పుడల్లా సొంత ప్రజల మధ్య ఉన్నాననే అనుభూతి కలుగుతుందని పేర్కొన్నారు. అస్సాం అభివృద్ధి అనేది తనకు కేవలం ఒక అవసరం మాత్రమే కాదని అదొక బాధ్యత, జవాబుదారీతనం అని ఆయన చెప్పారు. గత పదకొండు ఏళ్లలో అస్సాం, ఈశాన్య ప్రాంతాల కోసం లక్షల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించినట్లు తెలిపారు. అస్సాం మరింత పురోగమిస్తోందన్న ఆయన ఈ విషయంలో రాష్ట్రం కొత్త మైలురాళ్లను సృష్టిస్తోందని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహితను అమలు చేసిన మొదటి రాష్ట్రంగా అస్సాం నిలవటం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. 50 లక్షలకు పైగా స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్లను అమర్చి అస్సాం రికార్డు సృష్టించిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వాల కాలంలో లంచాలు లేదా సిఫార్సులు లేకుండా ప్రభుత్వ ఉద్యోగం పొందడం అసాధ్యంగా ఉండేదన్న ఆయన నేడు అటువంటి పద్ధతులు లేకుండా వేలాది మంది యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ఆధ్వర్యంలో అస్సాం సంస్కృతిని ప్రతి వేదికపై ప్రచారం చేస్తున్నట్లు ప్రధాని వివరించారు. 2023 ఏప్రిల్ 13న గౌహతి స్టేడియంలో 11,000 కంటే ఎక్కువ మంది కళాకారులు కలిసి బిహు నృత్యాన్ని ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన చారిత్రాత్మక ఘట్టాన్ని ఆయన గుర్తు చేశారు. ఇటువంటి కొత్త రికార్డులను సృష్టించడం ద్వారా అస్సాం వేగంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.

ఈ కొత్త టెర్మినల్ భవనంతో గౌహతి, అస్సాంల సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందన్న ప్రధానమంత్రి.. దీని ద్వారా ఏటా 1.25 కోట్ల కంటే ఎక్కువ మంది ప్రయాణించవచ్చని ప్రధానంగా పేర్కొన్నారు. ఇది అస్సాంను సందర్శించే పర్యాటకుల సంఖ్యను పెంచడమే కాకుండా మా కామాఖ్య దేవిని భక్తులు దర్శించుకోవటాన్ని మరింత సులభతరం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కొత్త విమానాశ్రయ టెర్మినల్‌లోకి అడుగు పెట్టినప్పుడు “సాంస్కృతిక వారసత్వంతో కూడిన అభివృద్ధి” అనే మంత్రానికి ఉన్న నిజమైన అర్థం స్పష్టంగా తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. అస్సాం ప్రకృతి, సంస్కృతిని దృష్టిలో ఉంచుకుని ఈ విమానాశ్రయాన్ని రూపొందించినట్లు తెలియజేసిన ఆయన లోపల పచ్చదనంతో కూడిన ఒక ఇండోర్ ఫారెస్ట్‌ను తలపించేలా ఏర్పాట్లు ఉన్నాయని చెప్పారు. ప్రతి ప్రయాణికుడు ప్రశాంతతతో పాటు సౌకర్యవంతమైన అనుభూతిని పొందేలా ఈ డిజైన్ ప్రకృతితో మమేకమై ఉందని ఆయన అన్నారు. నిర్మాణంలో వెదురు వినియోగానికి ఉన్న ప్రత్యేకతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అస్సాం జీవితంలో వెదురు ఒక అంతర్భాగమని.. అది బలం– అందం రెండింటికీ చిహ్నమని పేర్కొన్నారు. 2017లో తమ ప్రభుత్వం తీసుకున్న ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని ఈ సందర్భంగా ప్రధాని గుర్తు చేశారు. అటవీయేతర ప్రాంతాలలో పెరిగే వెదురును చట్టబద్ధంగా ‘చెట్టు’గా కాకుండా ‘గడ్డి’గా వర్గీకరించేలా భారత అటవీ చట్టం–1927ను సవరించినట్లు తెలిపారు. ఇదే నేడు అద్భుత నిర్మాణమైన ఈ కొత్త టెర్మినల్ రూపకల్పనకు దారితీసిందని ఆయన అన్నారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి అనేది ఒక అత్యంత ముఖ్యమైన సందేశాన్ని తెలియజేస్తోందన్న ప్రధాని.. ఇది పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని, అనుసంధానత విషయంలో పెట్టుబడిదారులకు నమ్మకాన్ని కలిగిస్తుందని, స్థానిక ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరుకోవడానికి మార్గాలను తెరుస్తుందని అన్నారు. కొత్త అవకాశాలు రానున్నందున దీని ద్వారా యువతకు అతిపెద్ద భరోసా లభిస్తుందని చెప్పారు. “నేడు అస్సాం అపరిమితమైన అవకాశాల విమానంలో దూసుకుపోతున్నట్లు కనిపిస్తోంది” అని ప్రధాని వ్యాఖ్యానించారు.

నేడు భారతదేశం పట్ల ప్రపంచ దృక్పథం మారిందన్న ప్రధానమంత్రి.. దేశం పోషిస్తోన్న పాత్ర కూడా రూపాంతరం చెందిందని అన్నారు. ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా భారత్ సాగుతోందని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం 11 ఏళ్లలోనే ఇది ఎలా సాధ్యమైందని ప్రశ్నించిన ఆయన.. ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి అనేది ఇందులో కీలక పాత్ర పోషించిందని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశం అనే సంకల్పాన్ని నెరవేర్చుకోవడానికి మౌలిక సదుపాయాలపై దృష్టి పెడుతూ 2047 కోసం భారత్ సిద్ధమవుతోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ భారీ అభివృద్ధిలో అత్యంత ముఖ్యమైన అంశం ప్రతి రాష్ట్రం, ప్రతి ప్రాంతం భాగస్వామ్యమని ఆయన ఉద్ఘాటించారు. ప్రభుత్వం వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపిన ఆయన ప్రతి రాష్ట్రం కలిసి పురోగమించేలా, అభివృద్ధి చెందిన భారత్ అనే మిషన్‌లో పాలుపంచుకునేలా చూస్తోందని ఆయన పేర్కొన్నారు. అస్సాం, ఈశాన్య ప్రాంతాలు ఈ మిషన్‌కు నాయకత్వం వహిస్తుండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. యాక్ట్ ఈస్ట్ పాలసీ ద్వారా ఈశాన్య ప్రాంతానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపిన ఆయన.. నేడు అస్సాం భారతదేశపు ‘తూర్పు ముఖద్వారం’గా ఎదుగుతోందని చెప్పారు. భారత్‌ను ఆసియాన్ దేశాలతో అనుసంధానించే వంతెన పాత్రను అస్సాం పోషిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రారంభం మరింత పురోగమిస్తుందని, అనేక రంగాలలో అస్సాం అభివృద్ధి చెందిన భారత్‌కు ఇంజిన్‌గా మారుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

”అస్సాంతో పాటు ఈశాన్య ప్రాంతమంతా దేశాభివృద్ధికి నూతన ముఖద్వారంగా మారుతున్నాయి” అని శ్రీ నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. బహుళ–రవాణా అనుసంధాన దార్శనికత ఈ ప్రాంత పరిస్థితిని, దిశను మార్చివేసిందని ఆయన అన్నారు. అస్సాంలో కొత్త వంతెనల నిర్మాణం, కొత్త మొబైల్ టవర్ల ఏర్పాటు, ప్రతి అభివృద్ధి ప్రాజెక్టు సాగుతున్న వేగం దేశపు కలలను సాకారం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన వంతెనలు అస్సాంకు అనుసంధాన విషయంలో కొత్త బలాన్ని, విశ్వాసాన్ని ఇచ్చాయని ఆయన స్పష్టం చేశారు. స్వాతంత్ర్యానంతరం ఆరు–ఏడు దశాబ్దాల్లో ఇక్కడ కేవలం మూడు ప్రధాన వంతెనలు మాత్రమే నిర్మించగా... గత దశాబ్ద కాలంలోనే నాలుగు కొత్త భారీ వంతెనలు పూర్తి చేయడంతో పాటు అనేక చరిత్రాత్మక ప్రాజెక్టులూ రూపుదిద్దుకుంటున్నాయని ప్రధానమంత్రి తెలిపారు. బోగిబీల్, ధోలా–సాదియా వంటి పొడవైన వంతెనలు అస్సాంను వ్యూహాత్మకంగా మరింత బలోపేతం చేశాయన్నారు. రైల్వే అనుసంధానంలోనూ విప్లవాత్మక మార్పు వచ్చిందని, బోగిబీల్ వంతెన అస్సాంకు, దేశంలోని మిగిలిన ప్రాంతాలకు మధ్య దూరాన్ని తగ్గించిందని శ్రీ మోదీ తెలిపారు. గౌహతి నుంచి న్యూ జల్పైగురికి నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించిందని ఆయన తెలిపారు. జలమార్గాల అభివృద్ధితోనూ అస్సాం లబ్ధి పొందుతోందని, సరుకు రవాణా 140 శాతం పెరిగిందన్నారు. బ్రహ్మపుత్ర కేవలం నది మాత్రమే కాదని, ఆర్థిక శక్తి ప్రవాహమని నిరూపితమైందని శ్రీ మోదీ వివరించారు. పాండులో మొదటి నౌకా మరమ్మతు కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నారనీ, వారణాసి నుంచి దిబ్రూగఢ్ వరకు గంగా విలాస్ క్రూయిజ్ పట్ల నెలకొన్న ఉత్సాహం ఈశాన్య ప్రాంతాన్ని ప్రపంచ క్రూయిజ్ పర్యాటక పటంలో సమున్నత స్థానంలో నిలిపిందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

అస్సాంతో పాటు యావత్ ఈశాన్య ప్రాంతాన్ని అభివృద్ధికి దూరం చేసిన గత ప్రభుత్వాలను విమర్శిస్తూ... దీనివల్ల దేశ భద్రత, ఐక్యత, సమగ్రత విషయంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని శ్రీ మోదీ అన్నారు. ప్రతిపక్షాల పాలనలో దశాబ్దాల పాటు హింస ప్రబలిందని, అయితే గత 10–11 సంవత్సరాలుగా దానిని అంతం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు ఈశాన్యంలో హింస, రక్తపాతం రాజ్యమేలిన చోటుకి... ఈ రోజు 4జీ, 5జీ సాంకేతికత ద్వారా డిజిటల్ కనెక్టివిటీ వస్తోందని ఆయన పేర్కొన్నారు. ఒకప్పుడు హింసతో ప్రభావితమైన ప్రాంతాలుగా పరిగణించిన జిల్లాలు ఇప్పుడు ఆకాంక్షిత జిల్లాలుగా అభివృద్ధి చెందుతున్నాయని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో ఈ ప్రాంతాలే పారిశ్రామిక కారిడార్లుగా మారతాయని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. ఈశాన్య ప్రాంతం పట్ల ఒక కొత్త విశ్వాసం ఏర్పడిందని, దానిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

అస్సాం, ఈశాన్య ప్రాంతం అభివృద్ధిలో విజయం సాధించడానికి కారణం... ప్రభుత్వం ఈ ప్రాంత గుర్తింపును, సంస్కృతిని పరిరక్షించడమేనని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు ఈ గుర్తింపును తుడిచిపెట్టడానికి కుట్ర పన్నాయనీ, ఈ కుట్రలు కేవలం కొన్ని సంవత్సరాలకే పరిమితం కాలేదని ఆయన పేర్కొన్నారు. ఈ దుశ్చర్యకు మూలాలు స్వాతంత్ర్యానికి పూర్వమే ఉన్నాయన్నారు. అప్పట్లో ముస్లిం లీగ్, బ్రిటిష్ ప్రభుత్వం భారత విభజనకు రంగం సిద్ధం చేస్తున్న సమయంలో అస్సాంను అవిభక్త బెంగాల్‌లో... అంటే తూర్పు పాకిస్తాన్‌లో భాగం చేసేందుకు ప్రణాళిక చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కుట్రలో కాంగ్రెస్ పార్టీ భాగం కానున్న సమయంలో శ్రీ బర్డోలోయ్ తన సొంత పార్టీకి వ్యతిరేకంగా నిలబడి, అస్సాం గుర్తింపును నాశనం చేసే ఈ కుట్రను వ్యతిరేకించారని తెలిపారు. అస్సాంను దేశం నుంచి వేరు కాకుండా ఆయన కాపాడారని శ్రీ మోదీ గుర్తు చేశారు. తమ పార్టీ ప్రతి దేశభక్తుడిని గౌరవించడంలో పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి నాయకత్వంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు బర్డోలోయ్ గారికి భారతరత్న పురస్కారం ప్రదానం చేసినట్లు శ్రీ మోదీ తెలిపారు.

స్వాతంత్ర్యానికి ముందు శ్రీ బర్డోలోయ్ గారు అస్సాంను కాపాడారనీ, అయితే స్వాతంత్ర్యానంతర కాలంలో మొదటి పాలక వర్గం ఆ తర్వాత మరోసారి అస్సాం వ్యతిరేక, దేశ వ్యతిరేక కార్యకలాపాలను ప్రారంభించిందని ప్రధానమంత్రి విమర్శించారు. బెంగాల్, అస్సాంలలో చొరబాటుదారులకు స్వేచ్ఛను కల్పించడం ద్వారా మతపరమైన సంతృప్తితో ఓటు బ్యాంకును విస్తరించుకోవడానికి వారు కుట్ర పన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత జనాభా పూర్తిగా మారిపోయిందనీ... ఈ చొరబాటుదారులు అడవులు, ప్రభుత్వ భూములను ఆక్రమించారని ఆయన తెలిపారు. ఫలితంగా అస్సాం రాష్ట్ర భద్రత, గుర్తింపు ప్రమాదంలో పడిందని ప్రధానమంత్రి వివరించారు.అస్సాం వనరులను అక్రమ, దేశ వ్యతిరేక ఆక్రమణదారుల నుంచి విముక్తి చేయడానికి శ్రీ హిమంత బిస్వ శర్మ నేతృత్వంలోని ప్రభుత్వం శ్రద్ధగా పనిచేస్తోందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. అస్సాం వనరుల ప్రయోజనాలు ఆ రాష్ట్ర ప్రజలకే దక్కేలా చూసేందుకు ప్రతి స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. చొరబాట్లను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని, అక్రమ చొరబాటుదారులను తొలగించడానికి వారిని గుర్తించే ప్రక్రియలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.చొరబాటుదారులను తొలగించడం గురించి సుప్రీంకోర్టు మాట్లాడినప్పటికీ... ప్రతిపక్షాలు, వారి కూటమి బహిరంగంగా దేశ వ్యతిరేక ఎజెండాలను స్వీకరించాయని ప్రధానమంత్రి విమర్శించారు.

# సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ దార్శనికత మార్గనిర్దేశంలో పేదల జీవితాలను మార్చిన మా ప్రయత్నాలు: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 22: అస్సాంలోని దిబ్రూగఢ్‌లో గల నామరూప్ లో అస్సాం వ్యాలీ ఫర్టిలైజర్-కెమికల్ కంపెనీకు చెందిన అమ్మోనియా- యూరియా ఎరువుల ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగించిన శ్రీ మోదీ... ఇది చౌలుంగ్ సుఖపా, మహావీర్ లచిత్ బోర్ఫుకాన్ వంటి గొప్ప వీరుల భూమి అని వ్యాఖ్యానించారు. భీంబర్ దేవూరి, షహీద్ కుషాల్ కున్వర్, మోరన్ రాజు బోడౌసా, మాలతీ మేమ్, ఇంది రా మిరి, స్వర్గదేవ్ సర్బానంద సింగ్, పరాక్రమానికి మారుపేరు గా నిలిచే సతీ సాధని వంటి వారి సహకారాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. పరాక్రమం, త్యాగాలకు నిలయమైన ఉజాని అస్సాం పవిత్ర నేలకు నమస్కరిస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు.

తనముందు కనిపిస్తున్న అశేష ప్రజానీకం చూపుతున్న ఆప్యాయత మరవలేనిదని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. పెద్ద సంఖ్యలో తల్లులు, ఆడపడుచులు ఇక్కడకు రావడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. వారు తెచ్చిన ప్రేమ, ఆశీర్వాదాలు అసాధారణమైనవని ఆయన తెలిపారు. అస్సాం తేయాకు తోటల సువాసనను మోసుకుని చాలా మంది మహిళలు ఇక్కడకు వచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సువాసన అస్సాంతో తనకు గల సంబంధంలో ఒక ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. సభకు హాజరైన వారందరికీ నమస్కరించిన ఆయన, వారు చూపిన ఆప్యాయత, ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు.

అస్సాంతో పాటు ఈశాన్య ప్రాంతాలన్నింటికీ ఈ రోజు చరిత్రాత్మకమైనదని శ్రీ మోదీ తెలిపారు. నామ్ రూప్, దిబ్రూఘర్ ప్రాంతాల చిరకాల స్వప్నం నెరవేరిందనీ, ఈ ప్రాంతంలో పారిశ్రామిక పురోగతికి నూతన అధ్యాయం ప్రారంభమైందని ఆయన వ్యాఖ్యానించారు. కొద్దిసేపటి కిందట తాను అమ్మోనియా-యూరియా ఎరువుల కర్మాగారానికి భూమి పూజ చేశానన్నారు. దిబ్రూఘర్‌కు చేరుకునే ముందు గౌహతి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్‌ను ప్రారంభించానని ఆయన తెలిపారు. అస్సాం ఇప్పుడు అభివృద్ధిలో కొత్త వేగాన్ని అందుకుందని అందరూ చెబుతున్నారని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని, అస్సాంను మరింత ముందుకు తీసుకెళ్లాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు. అహోం రాజ్యంలో అస్సాం బలం, కీలక పాత్రను ఆయన గుర్తు చేసుకున్నారు. అభివృద్ధి చెందిన భారత్‌లో అస్సాం అంతే శక్తిమంతమైన పాత్రను పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. కొత్త పరిశ్రమల ప్రారంభం, ఆధునిక మౌలిక సదుపాయాల నిర్మాణం, సెమికండక్టర్ల తయారీ, వ్యవసాయంలో కొత్త అవకాశాలు, టీ తోటలు, వాటి కార్మికుల పురోగతి, పర్యాటక రంగంలో పెరుగుతున్న సామర్థ్యాన్ని ఆయన వివరించారు. అస్సాం ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందుతోందన్న ప్రధానమంత్రి... ఆధునిక ఎరువుల కర్మాగార ప్రారంభం పట్ల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గౌహతి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ ప్రారంభమైనందుకు ప్రజలను అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో పరిశ్రమలు, కనెక్టివిటీలు కలిసి అస్సాం కలలను సాకారం చేస్తున్నాయనీ, యువత పెద్ద కలలు కనేలా స్ఫూర్తినిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో దేశంలోని రైతులు, అన్నదాతలు కీలక పాత్ర పోషిస్తున్నారని శ్రీ మోదీ స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాలు అత్యంత ప్రాధాన్యంగా భావిస్తూ పనిచేస్తోందనీ, రైతు అనుకూల పథకాలను అందరికీ విస్తరిస్తున్నదని ప్రధానమంత్రి తెలిపారు. వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలతో పాటు, రైతులకు నిరంతర ఎరువుల సరఫరాను నిర్ధారించడం చాలా అవసరమని ఆయన గుర్తు చేశారు. రాబోయే కాలంలో ఈ కొత్త యూరియా ప్లాంట్ సరిపడా సరఫరాకు భరోసానిస్తుందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. ఏటా 12 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఎరువులను ఉత్పత్తి చేసే ఎరువుల ప్రాజెక్టులో దాదాపు రూ.11,000 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. స్థానికంగా ఉత్పత్తి జరుగుతున్నందున సరఫరా వేగంగానే ఉంటుందనీ, సరుకు రవాణా ఖర్చులూ తగ్గుతాయని ఆయన స్పష్టం చేశారు.

నామరూప్ యూనిట్ ఉపాధికి, స్వయం ఉపాధి కోసం వేలాది కొత్త అవకాశాలను సృష్టిస్తుందన్న శ్రీ మోదీ... ఈ ప్లాంట్ కార్యాకలాపాలు ప్రారంభమైన వెంటనే చాలా మందికి స్థానికంగా శాశ్వత ఉద్యోగాలు లభిస్తాయన్నారు. మరమ్మతు, సరఫరా, ఇతర సంబంధిత కార్యకలాపాల వంటి అనుబంధ పనులూ యువతకు ఉపాధి కల్పిస్తాయని శ్రీ మోదీ తెలిపారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఇలాంటి రైతు సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని శ్రీ మోదీ అన్నారు. నామ్ రూప్ చాలా కాలంగా ఎరువుల ఉత్పత్తికి కేంద్రంగా ఉండేదన్నారు. ఒకప్పుడు ఇక్కడ ఉత్పత్తి అయ్యే ఎరువులు ఈశాన్య ప్రాంతాల పొలాలను బలోపేతం చేసి, రైతుల పంటలకు మద్దతునిచ్చాయని ఆయన పేర్కొన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎరువుల సరఫరా ఒక సవాలుగా ఉన్నప్పటికీ, నామ్ రూప్ రైతులకు మాత్రం ఇది ఆశాజనకంగానే ఉందని ఆయన గుర్తు చేసుకున్నారు. అయితే, కాలక్రమేణా పాత మొక్కల సాంకేతికత పాతబడిపోయిందని, గత ప్రభుత్వాలు దానిని పట్టించుకోలేదని ఆయన తెలిపారు. ఫలితంగా నామ్ రూప్ ప్లాంటలోని అనేక యూనిట్లను మూసివేయడంతో ఈశాన్య ప్రాంత రైతులు ఇబ్బందుల్లో పడ్డారు... వారి ఆదాయాలు దెబ్బతిన్నాయి... వ్యవసాయ ఇబ్బందులు పెరుగుతున్నాయి.... గత ప్రభుత్వం సృష్టించిన ఈ సమస్యలను ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరిస్తున్నాయని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

అస్సాంలో మాదిరిగానే అనేక ఇతర రాష్ట్రాల్లో ఎరువుల కర్మాగారాలు కూడా మూతపడ్డాయని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఆ సమయంలో రైతులు యూరియా కోసం పొడవైన క్యూల్లో నిలబడాల్సి వచ్చిందనీ, దుకాణాల వద్ద పోలీసులను మోహరించడమే కాకుండా రైతులపై లాఠీ ఛార్జీలు జరిగిన సంఘటనలూ ఉండేవని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్షాలు ఈ పరిస్థితులను మరింత దిగజార్చాయని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని సరిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వాల పాలనలో ఎరువుల కర్మాగారాలు మూతపడితే... ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌని, రామగుండంలలో అనేక ప్లాంట్లు ప్రారంభమయ్యాయని ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఈ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్నీ ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రయత్నాల ఫలితంగానే యూరియా రంగంలో భారత్ స్వయం-సమృద్ధి దిశగా పయనిస్తోందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

"2014లో దేశం కేవలం 225 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే ఉత్పత్తి చేసింది. ఈ రోజు ఉత్పత్తి దాదాపు 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుంది'' అని ప్రధానమంత్రి తెలిపారు. అయితే ఏటా దాదాపు 380 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మన రైతులకు అవసరమనీ, ఈ అంతరాన్ని తగ్గించడం దిశగా ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. విదేశాల నుంచి అధిక ధరలకు దిగుమతి చేసుకున్న యూరియా కూడా రైతులపై భారం పడటానికి కారణమైందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వమే సబ్సిడీల రూపంలో ఆ ఖర్చును భరిస్తోందని శ్రీ మోదీ తెలిపారు. భారత రైతులు కేవలం రూ.300లకి యూరియా సంచీని పొందుతారని, అదే సంచీ కోసం ప్రభుత్వం ఇతర దేశాలకు దాదాపు రూ.3,000 చెల్లిస్తోందని ఆయన వివరించారు. రైతు సోదరీసోదరులపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా మిగిలిన మొత్తాన్ని తమ ప్రభుత్వమే భరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. యూరియా, ఇతర ఎరువుల వినియోగాన్ని తగినంత పరిమాణంలోనే ఉపయోగించడం ద్వారా నేలను రక్షించాలని రైతులను ఆయన కోరారు.

ఈ రోజు విత్తనాల నుంచి మార్కెట్ దాకా తమ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. వ్యవసాయ పనులకు సంబంధించిన డబ్బును రైతుల ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తున్నామని, తద్వారా వారు రుణాల కోసం తిరగాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇప్పటి వరకు దాదాపు రూ.4 లక్షల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఒక్క ఏడాదిలోనే రైతులకు మద్దతుగా రూ.35,000 కోట్ల విలువైన రెండు కీలక పథకాలను ప్రారంభించినట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన, దల్హన్ ఆత్మనిర్భరత మిషన్ పథకాలు వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహిస్తాయని ఆయన తెలిపారు.

రైతుల ప్రతి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పనిచేస్తోందని శ్రీ మోదీ తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా పంటలు దెబ్బతిన్నప్పుడు... పంటల బీమా పథకం ద్వారా రైతులకు మద్దతు లభిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. రైతులు తమ ఉత్పత్తులకు సరైన ధర పొందేలా సేకరణ ఏర్పాట్లు మెరుగుపడ్డాయని ఆయన స్పష్టం చేశారు. రైతులు బలంగా ఉన్నప్పుడే దేశం పురోగతి సాధించగలదని ప్రభుత్వం దృఢంగా విశ్వసిస్తుందనీ, ఈ దిశగా సాధ్యమైన అన్ని ప్రయత్నాలూ జరుగుతున్నాయని ప్రధానమంత్రి ధ్రువీకరించారు.

కేంద్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పశుసంవర్ధక రైతులు, చేపల పెంపకందారులకూ కిసాన్ క్రెడిట్ కార్డ్ సౌకర్యం కల్పించామనీ, వారు దాని నుంచి ఎంతో ప్రయోజనం పొందుతున్నారని ప్రధానమంత్రి గుర్తు చేశారు. ఈ సంవత్సరం కేసీసీ ద్వారా రైతులు రూ.10 లక్షల కోట్లకు పైగా సహాయం పొందారని ఆయన తెలిపారు. జీవ-ఎరువులపై జీఎస్టీ తగ్గింపు ద్వారా రైతులకు గణనీయమైన ఉపశమనం కలిగిందని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని చురుగ్గా ప్రోత్సహిస్తోందని, ఇప్పటికే లక్షలాది మంది రైతులను అనుసంధానిస్తూ ప్రకృతి వ్యవసాయంపై జాతీయ మిషన్ ప్రారంభించామని శ్రీ మోదీ తెలిపారు. ఇటీవలి సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా 10,000 రైతు ఉత్పత్తి సంస్థలు (ఎఫ్‌పిఓలు) స్థాపించామని ఆయన స్పష్టం చేశారు. ఈశాన్యంపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం ఆయిల్ పామ్‌కు సంబంధించి ఒక మిషన్‌నూ ప్రారంభించిందనీ, ఇది దేశాన్ని ఆహార సంబంధ నూనెల రంగంలో స్వయం-సమృద్ధి సాధించేలా చేయడమే కాకుండా ఈ ప్రాంత రైతుల ఆదాయాన్నీ పెంచుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ ప్రాంతంలో టీ తోట కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్న ప్రధానమంత్రి... అస్సాంలోని ఏడున్నర లక్షల మంది టీ తోట కార్మికులకు జన్ ధన్ బ్యాంకు ఖాతాలు తెరవడానికి తమ ప్రభుత్వం సహాయపడిందని పేర్కొన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానం ద్వారా కార్మికులు వారి ఖాతాల్లోకి నేరుగా డబ్బులు బదిలీ చేసే ప్రయోజనాన్ని ఇప్పుడు పొందుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. టీ తోటలు గల ప్రాంతాల్లో పాఠశాలలు, రహదారులు, విద్యుత్, నీరు, ఆసుపత్రుల వంటి సౌకర్యాలను ప్రభుత్వం విస్తరిస్తోందని ప్రధానమంత్రి వివరించారు.

ప్రభుత్వం సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ మంత్రంతో ముందుకు సాగుతోందని, ఈ దార్శనికత పేదల జీవితాల్లో పెను పరివర్తనను తీసుకొచ్చిందని శ్రీ మోదీ తెలిపారు. ఈ ప్రయత్నాల కారణంగా గత 11 సంవత్సరాల్లో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారన్నారు. దేశంలో ఒక నవ-మధ్యతరగతి ఉద్భవించిందని ప్రధానమంత్రి తెలిపారు. ఇటీవలి సంవత్సరాల్లో పేద కుటుంబాల జీవన ప్రమాణాలు నిరంతరం మెరుగుపడటం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు.

దేశంలో జరుగుతున్న మార్పులకు ప్రతీకగా నిలిచే కొత్త డేటా వచ్చిందని ప్రధానమంత్రి తెలిపారు. గతంలో గ్రామాల్లోని అత్యంత పేద కుటుంబాల్లోని పది మందిలో ఒకరికి మాత్రమే సైకిల్ ఉండేదని, ఇప్పుడు గ్రామాల్లో దాదాపు సగం కుటుంబాలు బైక్, కారు కలిగి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు దాదాపు ప్రతి ఇంటికీ చేరుకున్నాయని, ఒకప్పుడు విలాసవంతమైనవిగా భావించిన రిఫ్రిజిరేటర్ల వంటి వస్తువులు ఇప్పుడు సర్వసాధారణమయ్యాయన్నారు. గ్రామాల వంటశాలల్లోనూ అవి చోటు సంపాదించాయని ఆయన వ్యాఖ్యానించారు. స్మార్ట్‌ఫోన్లు వ్యాప్తి చెందినప్పటికీ, గ్రామాల్లో టీవీ చూసే ధోరణి పెరిగిందని ఆయన తెలిపారు. ఈ మార్పులు వాటంతట అవే జరగలేదని, దేశంలోని పేదలు సాధికారత పొందుతున్నారనీ, మారుమూల ప్రాంతాల్లో నివసించే వారూ ఇప్పుడు అభివృద్ధి నుంచి ప్రయోజనం పొందుతున్నారని శ్రీ మోదీ వివరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలు, గిరిజనులు, యువత, మహిళల ప్రభుత్వాలని చెబుతూ... అస్సాం, ఈశాన్య ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న హింసను అంతం చేయడానికి తమ ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని శ్రీ మోదీ తెలిపారు. ప్రభుత్వం అస్సాం గుర్తింపును, సంస్కృతిని ఎల్లప్పుడూ అగ్రస్థానంలో ఉంచుతోందని, ప్రతి వేదికపై అస్సామీ గర్వానికి చిహ్నాలను హైలైట్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం గర్వంగా 125 అడుగుల మహావీర్ లచిత్ బోర్ఫుకాన్ విగ్రహాన్ని నిర్మించిందనీ... భూపేన్ హజారికా జయంతి శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించిందనీ... అస్సాం కళలు, చేతిపనులు, గమోసాలకు ప్రపంచస్థాయి గుర్తింపు లభించేలా ప్రోత్సహించిందని ఆయన తెలిపారు. కొద్ది రోజుల కిందట రష్యా అధ్యక్షుడు గౌరవనీయ వ్లాదిమిర్ పుతిన్ ఢిల్లీని సందర్శించిన సమయంలో ఆయనకు అస్సాం బ్లాక్ టీని ఎంతో గర్వంగా కానుకగా ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

అస్సాం గౌరవాన్ని పెంపొందించే ప్రతి ప్రయత్నానికీ ప్రాధాన్యమిస్తున్నామని ప్రధానమంత్రి తెలిపారు.

మనం ఇలాంటి పని చేపట్టినప్పుడు అది ప్రతిపక్షాలకు అత్యంత అసౌకర్యాన్ని కలిగిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రభుత్వం భూపేన్ హజారికాకు భారతరత్నను ప్రదానం చేసినప్పుడూ ప్రతిపక్షం దానిని బహిరంగంగానే వ్యతిరేకించిందన్నారు. పైగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడే 'మోదీ పాటలు పాడేవారికి, నాటకాలు ఆడే వారికి భారతరత్న ఇస్తున్నారు' అని వ్యాఖ్యానించారని ఆయన గుర్తు చేశారు. అస్సాంలో సెమి కండక్టర్ యూనిట్ ఏర్పాటు సమయంలోనూ ప్రతిపక్షం దానిని వ్యతిరేకించిందని ఆయన అన్నారు. టీ కమ్యూనిటీ సోదరీసోదరులకు దశాబ్దాలుగా భూమి హక్కులను నిరాకరించింది ప్రతిపక్ష ప్రభుత్వమేనని, అయితే తమ ప్రభుత్వం వారికి భూమి హక్కులను, గౌరవప్రదమైన జీవితాన్నీ ఇచ్చిందని ప్రధానమంత్రి గుర్తు చేశారు. ప్రతిపక్షం తన ఓటు బ్యాంకు బలోపేతం కోసం అస్సాం అడవులు, భూములను బంగ్లాదేశ్ చొరబాటుదారులకు అప్పగించడానికి ప్రయత్నిస్తూ, జాతి వ్యతిరేక ఆలోచనలను ముందుకు తెస్తూనే ఉందని ఆయన పేర్కొన్నారు.

ప్రతిపక్షాలకు అస్సాం పట్ల, రాష్ట్ర ప్రజల పట్ల, వారి గుర్తింపు పట్ల ఎటువంటి ఆందోళన లేదనీ... అధికారం, ప్రభుత్వంపై మాత్రమే ఆసక్తి ఉందని ప్రధానమంత్రి అన్నారు. ప్రతిపక్షాలు బంగ్లాదేశ్ చొరబాటుదారులను ఇష్టపడతాయనీ, వారికి ఇక్కడ స్థిర ఆవాసం కల్పిస్తూ వారిని రక్షిస్తూనే ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే ప్రతిపక్షాలు ఓటర్ల జాబితాలను సరిచేసే కార్యక్రమాలను వ్యతిరేకిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షాల బుజ్జగింపు, ఓటు బ్యాంకు రాజకీయాల విషం నుంచి అస్సాంను రక్షించాలని శ్రీ మోదీ పిలుపునిచ్చారు. అస్సాం గుర్తింపును, గౌరవాన్ని కాపాడటానికి తమ పార్టీ ఒక కవచంలా నిలుస్తుందని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.

అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో తూర్పు భారత్, ఈశాన్య ప్రాంతాల పాత్ర నిరంతరం పెరుగుతోందని శ్రీ మోదీ అన్నారు. తూర్పు భారతం దేశాభివృద్ధికి చోదకశక్తిగా మారుతోందని పునరుద్ఘాటించారు. కొత్త నమ్రూప్ యూనిట్ ఈ పరివర్తనకు చిహ్నమన్నారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే ఎరువులు అస్సాం పొలాలకు మాత్రమే కాకుండా బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లకూ ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఇది దేశ ఎరువుల అవసరాలకు ఈశాన్య ప్రాంతం అందించే గణనీయమైన సహకారం అని ఆయన స్పష్టం చేశారు. నమ్రూప్ వంటి ప్రాజెక్టులు రాబోయే కాలంలో, స్వయం-సమృద్ధ భారత్‌కు ఈశాన్య ప్రాంతం ప్రధాన కేంద్రంగా ఉద్భవించి, నిజమైన అర్థంలో అష్టలక్ష్మిగా కొలువై ఉంటుందని వ్యాఖ్యానిస్తూ ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు. కొత్త ఎరువుల కర్మాగారం పనుల ప్రారంభ సందర్భంగా ఆయన మరోసారి అందరినీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో అస్సాం గవర్నర్ శ్రీ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ హిమంత బిస్వ శర్మ, కేంద్ర మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

అస్సాంలోని దిబ్రూఘర్‌లో గల నమ్రూప్‌లో బ్రహ్మపుత్ర వ్యాలీ ఫర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ (బీవీఎఫ్‌సీఎల్) ప్రస్తుత ప్రాంగణంలో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా- యూరియా ఎరువుల ప్రాజెక్టుకు ప్రధానమంత్రి భూమిపూజ నిర్వహించారు.

రూ. 10,600 కోట్లకు పైగా అంచనా పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టు ప్రధానమంత్రి రైతు సంక్షేమ దార్శనికతను ముందుకు తీసుకెళ్తుంది. అస్సాంతో పాటు పొరుగు రాష్ట్రాల ఎరువుల అవసరాలను తీర్చుతుంది. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. గణనీయమైన ఉపాధిని కల్పిస్తుంది. ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఇది పారిశ్రామిక పునరుజ్జీవనం, రైతు సంక్షేమానికి మూలస్తంభంగా నిలుస్తుంది.

# అత్యున్నత గౌరవం..

## స్పైన్ సర్జన్ డాక్టర్ నరేష్ బాబుకు గోల్డెన్ జూబ్లీ ఒరేషన్ అవార్డు
## మల్లిక స్పైన్ సెంటర్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు




గుంటూరు డిసెంబర్ 22: గుంటూరులోని మల్లిక స్పైన్ సెంటర్ చీఫ్ ఆఫ్ స్పైన్ సర్వీసెస్ డా. జె. నరేష్ బాబు, ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ (ఐఓఏ) నిర్వహించిన 70వ వార్షిక జాతీయ సదస్సులో అత్యున్నత గౌరవంగా భావించే గోల్డెన్ జూబిలీ ఒరేషన్ అవార్డు – 2025ను గెలుచుకున్నారు. ఈ అవార్డుతో పాటు మరో రెండు ప్రతిష్టాత్మక గోల్డ్ మెడల్స్ కూడా ఆయన ఖాతాలో చేరడంతో, మొత్తం మూడు జాతీయ అవార్డులు సాధించిన ఘనత ఆయనకు దక్కింది. ఈ విజయంతో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలుగు రాష్ట్రాలకు జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు లభించింది.

ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈ అవార్డును, సర్వైకల్ స్పాండిలైటిస్ వల్ల నరాలపై పడే ఒత్తిడిపై డా. నరేష్ బాబు చేసిన ఒరిజినల్, ఇప్పటివరకు ప్రచురితం కాని పరిశోధనకు గాను ప్రదానం చేశారు. ఈ పరిశోధనను ప్రతిష్టాత్మక ప్లీనరీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రత్యేకంగా, తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన పరిశోధనకు ఈ అవార్డు లభించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ సమావేశానికి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

### ఉత్తమ స్పైన్ పరిశోధనకు గోల్డ్ మెడల్ – 2024

ఇదే సదస్సులో భాగంగా, వెన్నునొప్పితో బాధపడే రోగులలో ఎవరికెప్పుడు ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ సరైనదన్న అంశంపై చేసిన పరిశోధనకు గాను డా. నరేష్ బాబుకు హెచ్‌కే టీ రజా గోల్డ్ మెడల్ – 2024 లభించింది. ఈ అవార్డును గువాహటిలోని సారుసజాయ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వచ్చిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ల సమక్షంలో అందజేశారు.

### లంబార్ డిస్క్‌పై పరిశోధనకు గోల్డ్ మెడల్ – 2025

అదేవిధంగా, రోజువారీ జీవన శైలీ కార్యకలాపాలు నడుము డిస్క్ ఆరోగ్యంపై చూపే ప్రభావంపై నిర్వహించిన అధ్యయనానికి గాను డా. నరేష్ బాబుకు ఎస్.పీ. మండల్ గోల్డ్ మెడల్ – 2025 వరించింది. 100 లంబార్ డిస్కులపై డైనమిక్ ఎంఆర్ఐ ఆధారంగా చేసిన ఈ పరిశోధన, డిస్క్ అరుగుదలపై శాస్త్రీయ ఆధారాలను స్పష్టంగా వివరించింది. ఈ అవార్డును వచ్చే ఏడాది అహ్మదాబాద్‌లో జరిగే ఐఓఏ జాతీయ సదస్సులో అధికారికంగా ప్రదానం చేయనున్నారు.

### జాతీయ నిపుణుల ప్రశంసలు

డా. నరేష్ బాబు పరిశోధనలు రోజువారీ వెన్ను సమస్యల మూలాలను గుర్తించి, ఆధునిక ఇమేజింగ్ సాంకేతికతల ద్వారా సమర్థవంతమైన చికిత్స మార్గాలను సూచిస్తున్నాయని జాతీయ స్థాయి సీనియర్ ఆర్థోపెడిక్ నిపుణులు ప్రశంసించారు. ఈ మూడు జాతీయ అవార్డులు డా. నరేష్ బాబు వ్యక్తిగత ప్రతిభకు నిదర్శనంగా నిలవడమే కాకుండా, గుంటూరులోని మల్లిక స్పైన్ సెంటర్ జాతీయ స్థాయిలో ప్రముఖ వెన్నెముక చికిత్సా కేంద్రంగా గుర్తింపు పొందడం గర్వకారణమని వైద్య వర్గాలు పేర్కొన్నాయి.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని నిలదీసిన మహిళలు



హనుమకొండ డిసెంబర్ 22: ఇందిరమ్మ ఇల్లు పింఛన్ రాలేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని మహిళలు నిలదీశారు. సోమవారం గ్రేటర్ వరంగల్ 7వ డివిజన్‌లోని విజయ టాకీస్ వద్ద అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసేందుకు ఎమ్మెల్యే, మేయర్ అక్కడికి వచ్చిన క్రమంలో ఎమ్మెల్యేను మహిళలు ప్రశ్నించారు. ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు ఇస్తున్నారని, ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చినా బయట పడేస్తున్నారు తప్ప ఇస్తలేరని మహిళ నిలదీశారు. నీకు రాకపోతే వచ్చి దరఖాస్తు చేసుకోవాలని వేరేవాళ్ల గురించి నీకెందుకు అమ్మా.. ఇప్పుడు దరఖాస్తు ఇచ్చినవ్ కదా చూస్తానని ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా ఇందిరమ్మ ఇల్లు, పింఛన్ రావడంలేదని మహిళ వేడుకుంది.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ 7వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చిచ్చు రేపుతున్నాయి. డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు వచ్చినవారు వచ్చినవారందరూ ఒక్కసారిగా అవాక్కయ్యారు. పబ్లిక్ గార్డెన్‌లో, బయట, విజయటాకీస్ వద్ద భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

# బాలికకు అరుదైన చర్మ వ్యాధి.. రాయిలా, చెట్టు బెరడులా మారుతున్న శరీరం..!

ఛత్తీస్‌గఢ్. డిసెంబర్ 22: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన రాజేశ్వరి అనే చిన్నారి 'ఎపిడెర్మోలైటిక్ ఇక్తియోసిస్ అనే అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతోంది. ఈ వ్యాధి కారణంగా చర్మం పునరుత్పత్తి ప్రక్రియ దెబ్బతిని, ఆమె శరీరం క్రమంగా రాయి లా, చెట్టు బెరడు లా మారుతోంది.

బాలిక ఒళ్లంతా పొలుసులుగా మారి తీవ్ర వేదనకు గురిచేస్తున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లేదని వైద్యులు చెబుతున్నారు. కేవలం లక్షణాలను నియంత్రించగలమని అంటున్నారు. ఈ అరుదైన వ్యాధితో బాలిక తీవ్ర అవస్థలు పడుతోంది. కూర్చోవాలన్నా, నిలబడాలన్నీ భరించలేని నొప్పితో బాధపడుతోంది.




# డిసెంబర్ 23, 24 తేదీల్లో జరగనున్న భారీ పెసా మహోత్సవం కోసం సిద్ధమవుతున్న విశాఖపట్నం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:పంచాయతీల (షెడ్యూల్డ్ ప్రాంతాలకు విస్తరణ) చట్టం- 1996 (పెసా) అమల్లోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ 2025 డిసెంబర్ 23, 24 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో రెండు రోజుల పాటు 'పెసా మహోత్సవం: జానపద సంస్కృతి వేడుక'ను నిర్వహించనుంది. పెసా చట్టం వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 24వ తేదీని 'పెసా దినోత్సవం'గా పరిగణిస్తున్నాం. ఈ మహోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ - గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ వేడుకల్లో 10 పెసా రాష్ట్రాలకు చెందిన పంచాయతీ ప్రతినిధులు, క్రీడాకారులు, సాంస్కృతిక కళాకారులతోపాటు సుమారు 2,000 మంది ప్రతినిధులు పాల్గొంటారని భావిస్తున్నారు. పెసా ప్రాంతాల్లోని గిరిజన వర్గాల సాంస్కృతిక- సంప్రదాయ వారసత్వాన్ని వేడుక చేసుకునేందుకు ఈ పెసా మహోత్సవాన్ని ఒక జాతీయ సాంస్కృతిక కార్యక్రమంగా రూపొందించారు.

2025 డిసెంబర్ 24న పెసా చట్టానికి సంబంధించిన పలు ముఖ్యమైన జాతీయ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. సమాచార వ్యాప్తి- పెసా అమలును పర్యవేక్షించడం కోసం పెసా వెబ్‌సైట్, రాష్ట్రాల వారీగా అమలు పరిస్థితిని అంచనా వేయడానికి పెసా సూచికలు, అవగాహన - క్షేత్రస్థాయి సామర్థ్యాన్ని పెంచడం కోసం గిరిజన భాషల్లో పెసా శిక్షణ మాడ్యూళ్లు, హిమాచల్ ప్రదేశ్‌లోని కిన్నౌర్ జిల్లాకు సంబంధించిన సంప్రదాయ జ్ఞానం - సంస్కృతి - వారసత్వాన్ని తెలియజేసే ఒక ఈ-బుక్ వీటిలో ఉన్నాయి. వేడుకల్లో భాగంగా గుర్తించిన పది పెసా అంశాలపై పాల్గొనే రాష్ట్రాలకు చెందిన ఎన్నికైన ప్రతినిధుల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లోని పెసా గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించనున్నారు. దీనితో పాటు సామాజిక న్యాయం, జీవనోపాధి, ఆచార వ్యవహారాల పరిరక్షణ, సహజ వనరుల రక్షణ, సమాజ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తూ 2025 డిసెంబర్ 24న మొత్తం పది పెసా రాష్ట్రాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తారు.

భారతదేశ గిరిజన వారసత్వ చైతన్యం, వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ ఈ మహోత్సవంలో అనేక రకాల క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలను నిర్వహిస్తారు. విశాఖపట్నం నగరంలోని రామకృష్ణ బీచ్, ఇండోర్ స్టేడియం, క్రికెట్ స్టేడియం, కళావాణి ఆడిటోరియంలలో వివిధ కార్యక్రమాలకు నిర్వహించనుండగా.. ఈ మహోత్సవానికి విశాఖపట్నం పోర్ట్ అథారిటీ క్యాంపస్ ప్రధాన వేదిక కానుంది.

కొన్ని మినహాయింపులు సవరణలతో రాజ్యాంగంలోని పార్ట్-ఎపీ నిబంధనలను షెడ్యూల్డ్ ప్రాంతాలకు వర్తింపజేయటం కోసం పార్లమెంటు భారత రాజ్యాంగంలోని అధికరణ 243ఎం(4)(బీ) ప్రకారం 'పంచాయతీల (షెడ్యూల్డ్ ప్రాంతాలకు విస్తరణ) చట్టం-1996'ను ఆమోదించింది. దీనినే పెసా చట్టం అని పిలుస్తారు. భారత రాష్ట్రపతి ప్రకటించిన ప్రాంతాలనే షెడ్యూల్డ్ ప్రాంతాలు అని అంటారు. ఈ ప్రాంతాలకు సంబంధించిన నిబంధనలను రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1), ఐదో షెడ్యూల్ తెలియజేస్తాయి. ఈ షెడ్యూల్డ్ ప్రాంతాలను రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ కింద పేర్కొన్నందుకు వీటిని ఐదో షెడ్యూల్ ప్రాంతాలు అని కూడా అంటారు. ప్రస్తుతం ఈ ఐదో షెడ్యూల్ ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్నాయి.

# సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీరామ్ సుమలత

నిజామాబాద్,డిసెంబర్ 20: భీమ్‌గల్ మండల బాబానగర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీరామ్ సుమలత అరవింద్ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రత్యేక అధికారి ఎంఈవో డి.స్వామి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.

తమను సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీరామ్ సుమలత మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా చేపడతామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమ్య, ఉపసర్పంచ్ మంద ఇమ్మాన్యుల్, కారోబార్ గంగ నర్సయ్య, వార్డ్ సభ్యులు మణిక్యాల జమున, బానవత్ 'రవి, బాదావత్ శ్రీనివాస్, ఎట్టెపు భూమన్న, అనురాధ, హట్కర్ అమ్రపాల్, తోర్మిటి రాహుల్, గ్రామ అభిమాన నాయకులు తులసి, గౌస్, బాబా, ఇలియాస్, శ్రీధర్, వంశీ, భాను మొహమ్మద్ అస్లాం మజీద్, లడ్డు, అల్తాఫ్, సర్జి, అశు, మహిళలు పేద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఏ పేరుతో మరోసారి దేశాన్ని తప్పుదోవ పట్టించే కుట్ర జరుగుతోంది: శ్రీ చౌహాన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:'వికసిత్ భారత్: జీ రామ్ జీ' బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. రాష్ట్రపతి ఆమోదం అనంతరం 'వికసిత్ భారత్: జీ రామ్ జీ చట్టం' గురించి వివరించడంతో పాటు.. దానిపై ప్రచారమవుతున్న అపోహలను నివృత్తి చేస్తూ.. కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ ప్రకటన జారీ చేశారు.

ఎంజీఎన్ఆర్ఈజీఏ పేరుతో మరోసారి దేశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని కేంద్ర మంత్రి అన్నారు. "ఎంజీఎన్ఆర్ఈజీఏ కంటే వికసిత్ భారత్: జీ రామ్ జీ యోజన మెరుగ్గా ఉన్నప్పటికీ దాని గురించి వదంతులు వ్యాప్తి చెందుతున్నాయి" అని తెలిపారు.

కొత్త చట్టంలో 100 రోజులకు బదులుగా 125 పని దినాలకు చట్టబద్ధమైన హామీ ఉంటుందని శ్రీ చౌహాన్ అన్నారు. పని కల్పించలేని పక్షంలో నిరుద్యోగ భృతికి సంబంధించిన నిబంధనను కూడా మరింత బలోపేతం చేశారు. కూలీ చెల్లింపుల్లో జాప్యం జరిగితే అదనంగా పరిహారం చెల్లించే నిబంధన ఇప్పుడుంది. ప్రస్తుత సంవత్సరానికి ఈ పథకానికి రూ.1,51,282 కోట్లకు పైగా భారీ మొత్తాన్ని కేటాయించాలని ప్రతిపాదించామని, ఇది ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. ఇది తగినంత ఉపాధిని కల్పించేందుకు, సమగ్ర గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించేందుకు భరోసా ఇస్తుంది. ఉపాధి అవకాశాలు సమృద్ధిగా లభించేలా.. అభివృద్ధి చెందిన, స్వావలంబన సాధించిన, పేదరిక రహిత గ్రామాలను నిర్మించడమే దీని లక్ష్యం.

నీటి పరిరక్షణ, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి కార్యకలాపాలు, విపత్తు ఉపశమనం, తదితర పనులకు "అభివృద్ధి చెందిన గ్రామాల ద్వారా అభివృద్ధి చెందిన భారత్' లక్ష్యానికి అనుగుణంగా ప్రాధాన్యం లభిస్తుంది. ఈ పనులు దీర్ఘకాల ఆదాయ వనరులను ఏర్పాటు చేస్తాయి. అదే సమయంలో గ్రామీణ స్థిరత్వాన్ని, ఉత్పాదకతను బలోపేతం చేస్తాయి.

"125 రోజుల ఉపాధికి హామీ ఇవ్వడంతో పాటుగా.. వ్యవసాయ పనుల సమయంలో చిన్న, సన్నకారు రైతులకు ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేక నిబంధనలు పొందుపరిచాం.

ఈ చట్టం పేదలకు అనుకూలంగా, ప్రగతికి తోడ్పాటు అందించేలా, శ్రామికులకు పూర్తి ఉపాధి హామీని అందించేదిగా నిలుస్తుంది. ఇది అభివృద్ధి చెందిన భారత్‌కు పునాది అభివృద్ధి చెందిన గ్రామాలే అనే ప్రతిజ్ఞను ముందుకు తీసుకెళుతుంది" అని శ్రీ చౌహాన్ అన్నారు.

అదనపు చర్యలను వివరిస్తూ.. పరిపాలనా వ్యయ పరిమితిని 6 నుంచి 9 శాతానికి పెంచే ముఖ్యమైన నిబంధన ఈ చట్టంలో ఉందని కేంద్ర మంత్రి అన్నారు. ప్రతిపాదిత కేటాయింపుల్లోని రూ.1,51,282 కోట్లలో 9 శాతం అంటే దాదాపు రూ.13,000 కోట్లు ఉంటుంది. పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి సహాయకులు, సాంకేతిక సిబ్బందితో సహా ఈ పథకాన్ని అమలు చేసేవారికి సకాలంలో, తగినంత వేతనం అందేలా చూడటమే పెరిగిన పరిపాలన వ్యయం ప్రధానోద్దేశం. ఆర్థిక తోడ్పాటుకు లభించిన హామీతో.. ఈ క్షేత్ర స్థాయి బృందాలు ప్రాజెక్టులను సమర్థంగా నిర్వహించేందుకు, అట్టడుగు స్థాయిలో అత్యున్నత నాణ్యత కలిగిన పనిని అందించేందుకు సన్నద్ధమవుతారు.

సమగ్రాభివృద్ధి, గ్రామీణ పునరుజ్జీవనం, కార్మికులకు సాధికారత అందించడంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని 'వికసిత్ భారత్: జీ రామ్ జీ' చట్టం ప్రతిబింబిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. ఉపాధి హామీ, చట్టబద్ధమైన వేతనాలు, సామాజిక వనరులతో ప్రతి గ్రామాన్ని ఉత్పాదకతకు, గౌరవానికి, సుస్థిరాభివృద్ధికి కేంద్రంగా మార్చడమే దీని లక్ష్యం.

"పేదల హక్కులు, దేశ సంక్షేమ కోసం ఈ చట్టం రూపొందింది" అని శ్రీ చౌహాన్ స్పష్టం చేశారు. "మన కార్మికులకు ఉపాధి హామీని ఇచ్చి, సాధికారత, అభివృద్ధి చెందిన గ్రామాలతో అభివృద్ధి చెందిన భారత్‌కు పునాది వేస్తుంది" అని వివరించారు.

ఈ చట్టం గురించి అందరికీ అవగాహన కల్పించేలా వాస్తవాలను ప్రచారం చేయాలని పౌరులు, భాగస్వాములు సహకరించాలని శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ కోరారు. "అసత్య సమాచారానికి ఎవరూ బాధితులు కాకుండా.. సరైన సమాచారం ప్రతి ఇంటికి చేరువయ్యేలా కృషి చేద్దాం. ఎంజీఎన్ఆర్ఈజీఏ పరిధిలో నిర్దేశించిన లక్ష్యానికి బలమైన కొనసాగింపుగా 'వికసిత్ భారత్: జీ రామ్ జీ' పనిచేస్తుంది. ప్రత్యామ్నాయంగా కాదు. అభివృద్ధి చెందిన భారత్ కలను సాకారం చేయాలనే దార్శనికత ఇప్పుడు మరింత విస్తృతమైంది" అని తన ప్రసంగాన్ని ముగించారు.

# ఆదరించారు.. అభివృద్ధి చేసి చూపిస్తా

## -రాయపర్తి నూతన సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి
## -కనుల పండుగగా ప్రమాణ స్వీకార మహోత్సవం



వరంగల్,డిసెంబర్ 20:రాయపర్తి గ్రామ ప్రజలు నన్ను ఆదరించి గెలిపించారు స్థాయిని మించి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని రాయపర్తి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి అన్నారు.

సోమవారం పాలకమండలి ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ ముల్కనూరి.శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ ల ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేసి ఆయా పదవుల్లో కొలువుదీరారు.

అనంతరం నూతన సర్పంచ్ సహేంద్ర బిక్షపతి మాట్లాడుతూ.. రాయపర్తి గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా అన్నారు. గ్రామ పాలనలో అందరి అభీష్టం మేరకు పనిచేస్తా అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్, వార్డు మెంబర్లు, రాయపర్తి గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలి : తీకుల్ల సాయిరెడ్డి

సూర్యాపేట డిసెంబర్ 22: పెన్షనర్స్‌కు రావాల్సిన పెండింగ్ బిల్లులు రాష్ట ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర పూర్వ అద్యక్షుడు తికుల్ల సాయిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాద్యాయులు ప్రభుత్వం వద్ద దాచుకున్న సొమ్మును 2024 మార్చి నుండి పెన్షనర్స్‌కు ఇవ్వకుండా ఉన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఉపాధ్యాయ పెన్షనర్స్ కు ఈ దీనస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముప్పై, నలబై సంవత్సరాల పాటు ప్రభుత్వానికి, ప్రజలకు సేవ చేసి రిటైర్ అయిన ఉపాధ్యాయ, ఉద్యోగులకు గత ఇరవై ఒక్క నెలలుగా వారికి రావాల్సిన బెనిఫిట్స్ ను నేటికీ ఇవ్వకుండా కాలయాపన చేయడం మరీ అన్యాయమన్నారు.

ప్రతి నెలా వచ్చే పెన్షన్ వారు తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించడానికే సరిపోవడం లేదన్నారు. నెల నెలా కుటుంబ పోషణకు కొత్తగా అప్పు చేయాల్సిన దీనస్థితిలో నేడు అనేక మంది పెన్షనర్స్ ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మానసిక వేదనతో జబ్బున పడి ఇప్పటికే సుమారు 34 మంది పెన్షనర్స్ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ముఖ్యంగా పెన్షనర్స్ కు చెందాల్సిన బకాయిలు వెంటనే చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

## -కిష్టాపురం నూతన సర్పంచ్ కొండం రంగారెడ్డి
## -పండుగ వాతావరణంలో ప్రమాణ స్వీకారం



వరంగల్,డిసెంబర్ 20: కిష్టాపురం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ కొండం రంగారెడ్డి అన్నారు. సోమవారం గ్రామ పాలకమండలి ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని దుర్గమ్మ గుడి నుండి గ్రామపంచాయతీ వరకు అంగరంగ వైభవంగా ర్యాలీ నిర్వహించారు.తదుపరి గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ శృతి, గ్రామ కార్యదర్శి లక్ష్మి ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేసి ఆయా పదవుల్లో కొలువుదీరారు. అనంతరం నూతన సర్పంచ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. గ్రామానికి వెన్నుదన్నుగా ఉండి ఎల్లవేళలా ఉండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు కొండం కృపాకర్ రెడ్డి, టీజీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి కత్తి రవీందర్, మాజీ సర్పంచులు గట్టు నరసింహచార్యులు, ఎర్రం లలిత శ్రీనివాస్, సంకినేని ఉప్పలమ్మ, గ్రామ పెద్దలు కత్తి సోమయ్య, సజ్జన్, నవీన్, గిద్దె ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో నూతన ప్రాంతీయ పశు వైద్యశాల భవనం : ఎమ్మెల్యే పద్మావతి



నల్గొండ, డిసెంబర్ 20:: కోదాడ పట్టణంలో రూ.1.25 కోట్ల వ్యయంతో ప్రాంతీయ పశు వైద్యశాల నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్టు ఎమ్మెల్యే పద్మావతి తెలిపారు. సోమవారం కోదాడ పట్టణ ప్రాంతీయ వైద్యశాలలో గొర్రెలకు నట్టల నివారణ మందును తాపించే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించే గొర్రెల పెంపకందారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సకాలంలో తమ జీవాలకు నట్టల నివారణ మందును వేయించాలని కాపరులకు ఆమె సూచించారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సంక్లిష్టమైన శస్త్ర చికిత్స చేస్తూ జంతుజాలం ప్రాణాన్ని కాపాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. పశు ఔషధ బ్యాంక్‌కు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి దామచర్ల శ్రీనివాస్, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు యర్నేని వెంకటరత్నం బాబు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, కందుల కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కుటుంబాలకు అండగా భద్రత ఇన్సూరెన్స్ స్కీమ్ : ఎస్పీ నరసింహ

సూర్యాపేట డిసెంబర్ 22 : అకాల మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు భద్రతా ఇన్స్యూరెన్స్ స్కీమ్ అండగా ఉంటుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు. నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన సోమాని నాయక్ కుటుంబానికి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆరోగ్య భద్రత ఇన్సూరెన్స్ నగదు చెక్కును అందజేసి మాట్లాడారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. ప్రయాణ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హెల్మెట్ విధిగా ధరించాలన్నారు. విధులకు ముందుగా బయల్దేరి సురక్షితంగా గమ్యం చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్, అడ్మిన్ ఆర్ఎస్ఐ కె.అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

# 'నాగులపాటి అన్నారంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి'

## - సిపిఎం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్‌కు వినతి

నల్గొండ, డిసెంబర్ 20::పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం సూర్యాపేట జిల్లా కమిటి సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు.

సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం వారికి సిపిఎం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రంను సర్పంచ్‌కు అందజేశారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు, అర్హత ఉండి పెన్షన్ రాని వారికి పెన్షన్ అందేలా చూడాలన్నారు.

# నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధికి పాటుపడాలి : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



నల్గొండ, డిసెంబర్ 20::మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాలకవర్గంతో కలిసి ప్రాచీన శివరామ ఆలయంలో పూజలు నిర్వహించి, చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఆర్థికంగా బలపడిన వ్యక్తులు తమ గ్రామ అభివృద్ధికి సమయం కేటాయించి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని చెప్పారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అందరిని కలుపుకుని మునుగోడు గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ప్రత్యేక అధికారి, మునుగోడు సూపరింటెండెంట్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, పాల్వాయి గోవర్దన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారత్ మండపంలో ఈవీ ఎక్స్‌పోను సందర్శించిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్..

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:పర్యావరణ పరిరక్షణ మొదలు ఉపాధి కల్పన వరకూ..విద్యుత్తు వాహనాలు (ఈవీలు) భారత సరికొత్త అభివృద్ధికి చోదకశక్తిగా ఉంటున్నాయని సైన్సు, టెక్నాలజీ, భూ విజ్ఞాన శాస్త్రాల శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), పీఎంఓ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఇక్కడి భారత్ మండపంలో ఏర్పాటైన విద్యుత్తు వాహనాల (ఈవీ) ఎక్స్‌పోను ఈ రోజు సందర్శించిన సందర్భంగా మాట్లాడారు.

ఎగ్జిబిటర్లతో కూడా మంత్రి మాట్లాడారు. దేశీయ కంపెనీలు ప్రదర్శించిన 'భారత్ లో తయారీ' ఈవీ ఉత్పాదనలనూ, వివిధ రకాల విద్యుత్తు రవాణా సాధనాలనూ ఆయన సమీక్షించారు.

మంత్రి తన సందర్శనలో ఎగ్జిబిషన్‌లోని అనేక స్టాళ్లను పరిశీలించారు. విద్యుత్తు వాహనాలు, విడి భాగాలతో పాటు స్వచ్ఛ రవాణా సాంకేతికతలలో భారతీయ తయారీ సంస్థలు సాధించిన సత్వర పురోగతిని గమనించారు. దేశీయ ఈవీ కంపెనీల సామర్థ్యం, విశ్వాసం అంతకంతకూ పెరుగుతుండడాన్ని ప్రశంసించారు. ఈ రంగం స్వచ్ఛ, హరిత, మరింత స్థిర భవిష్యత్తు వైపు భారత్ పయనిస్తుండటంలో కీలక పాత్రను పోషిస్తోందని ఆయన వర్ణించారు.

ప్రసార మాధ్యమాలను ఉద్దేశించి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగిస్తూ, ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులో ఉన్న కొత్త సాంకేతిక ఐచ్ఛికాలను గురించి ప్రధానంగా ప్రస్తావించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఈ–మొబిలిటీ పట్ల ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహనను ఏర్పరచాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మొదటి నుంచీ చెబుతూ వస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. ప్రపంచంలో సరికొత్తగా తెర మీదకు వస్తున్న ఈ నవ కల్పనల ప్రయోజనాలను భారత్ పొందడమే కాకుండా స్వచ్ఛ ఇంధనం, సుస్థిర ప్రాతిపదిక కలిగిన రవాణా దిశగా సాగుతున్న పరివర్తన ప్రధాన ప్రయాణంలో ఇండియా చురుకైన భాగస్వామిగా మారుతోందని కూడా ఆయన అన్నారు.

స్వచ్ఛ ఇంధనానికి సంబంధించిన విస్తారిత అనుబంధ వ్యవస్థలో తీసుకు వచ్చిన సంస్కరణలకూ, ఇటీవల తీసుకున్న విధాన నిర్ణయాలకూ మధ్య సమతూకం ఏర్పడిందని మంత్రి అన్నారు. పరమాణు ఇంధన రంగంలో ప్రయివేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి తీసుకువచ్చిన 'శాంతి బిల్లు–2025' స్వచ్ఛ, విశ్వసనీయ ఇంధన వనరుల్ని పటిష్ఠపరచడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న సమగ్ర దృక్పథాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన తెలిపారు. భారత అభివృద్ధి లక్ష్యాలూ, పర్యావరణ లక్ష్యాల సాధనకు విద్యుత్తు ఆధారిత రవాణా సాధనాలు తోడ్పడుతూనే, మరో వైపు స్వచ్ఛ ఇంధనం పట్ల ప్రపంచ దేశాలలో కనుపిస్తున్న మొగ్గుతో ఈ రవాణా సాధనాలు సరిపోలుతున్నాయని ఆయన చెప్పారు.

విద్యుత్తు వాహనాలు వినియోగదారులు ఉపయోగించుకోవడానికి అనుకూలాలవైనవిగా ఉంటున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. సంప్రదాయ వాహనాల కన్నా ఈవీలను నడపడం ఎంతో సులభం, శారీరకంగా పెద్దగా శ్రమించనక్కరలేదని ఆయన అన్నారు. అంబులెన్సులు, ఈ–రిక్షాలు, ప్రయాణికుల వాహనాలతో పాటు వాణిజ్య అవసరాల వంటి వివిధ విభాగాల్లో వీటిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు, దీంతో ఇవి భిన్న రకాలైన రవాణా అవసరాలను తీర్చడానికి అనుకూలమైనవిగా మారాయని ఆయన తెలిపారు.

రవాణా, పర్యావరణం, స్వచ్ఛ ఇంధన దృష్టికోణాల నుంచి చూసినప్పుడు విద్యుత్తు ఆధారిత రవాణా కీలకమైందే కాకుండా ఔత్సాహిక పారిశ్రామికత్వం, ఉపాధి.. ప్రత్యేకించి యువతకు ఉద్యోగాల కల్పన పరంగా ఒక శక్తిమంతమైన సాధనంగా కూడా మారుతోందని మంత్రి ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో రూపొందించిన అనుబంధ విస్తారిత వ్యవస్థ.. పరిమిత పెట్టుబడులతోనే ఈవీ సంబంధిత వాణిజ్య వ్యవస్థలను ఏర్పాటు చేయడానికి యువ పారిశ్రామికవేత్తలకు అవకాశాలను కల్పించిందనీ, దీనికి ప్రభుత్వం సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తోందనీ, దీంతో వారు తక్కువ కాలంలో తమ వాణిజ్య వ్యవస్థల్ని ఎక్కువ టర్నోవర్ కలిగిన వ్యవస్థలుగా విస్తరించ గలుగుతున్నారనీ మంత్రి అన్నారు.

విద్యుత్తు వాహనాల రంగంలో ఉన్న అవకాశాలను గురించి యువజనులు మరింత విస్తృత అవగాహనను ఏర్పరుచుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. నవకల్పనలు దన్నుగా నిలిచే అభివృద్ధి సాధనకీ, స్వావలంబనకీ, సుస్థిరాభివృద్ధికీ విద్యుత్తు ఆధారిత రవాణా వ్యవస్థ ఆశాజనకమైన బాటను వేయగలుగుతుందని మంత్రి అన్నారు.

భారత్ మండపంలో నిర్వహిస్తున్న ఈవీ ఎక్స్‌పోలో ప్రధాన విద్యుత్ వాహన తయారీ సంస్థలు, అంకుర సంస్థలు, సాంకేతిక సేవా ప్రదాత సంస్థలతో పాటు విధాన రూపకల్పనలో భాగస్వామ్య వర్గాలు పాల్గొంటున్నాయి. ఈ ఎక్స్‌పో నవకల్పనల ప్రదర్శనకీ, ఆలోచనల మార్పిడికీ ఓ ఉమ్మడి వేదికగా నిలుస్తోంది. దీంతో పాటు 'మేక్ ఇన్ ఇండియా', 'వికసిత్ భారత్' దార్శనికతలకు అనుగుణంగా స్వచ్ఛ రవాణా, స్మార్ట్ రవాణాల దిశలో భారత్ పయనాన్ని ఈ ఈవీ ఎక్స్‌పో వేగవంతంగా మారుస్తోంది.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి

**–ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**పలు గ్రామాల్లో నూతన సర్పంచ్, పాలకవర్గాల ప్రమాణ స్వీకారం**



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 22:నేటినిజం (ప్రతినిధి): :రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల్లో నూతన సర్పంచ్, పాలకవర్గాల ప్రమాణ స్వీకారంకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టు కొమ్మలు అని అన్నారు.గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు పోతే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.నూతన సర్పంచ్ పాలకవర్గం గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలనీ సూచించారు.గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ పేర్కొన్నారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గతంలో నేను ఎంపీపీ, జడ్పిటీసీగా పని చేశానని, సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ప్రజల మనస్సు గెలుచుకోవాలనీ, రాజీవ్ గాంధీ ఢిల్లీ నుండి పంచాయితీలకు నేరుగా నిధులు వచ్చేలా చేశారని తెలిపారు.ప్రభుత్వం పక్షాన ఎల్లపుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# నంది కమాన్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా 'మ్యాథ్స్ అండ్ సైన్స్ ఫెయిర్'



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 22:నేటినిజం (ప్రతినిధి): మ్యాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నంది కమాన్ కృష్ణవేణి పాఠశాల ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనను పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.గణితంలోని క్లిష్టమైన సిద్ధాంతాలను అతి సులభంగా అర్థం చేసుకునేలా విద్యార్థులు రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిత్య జీవితంలో గణితం, విజ్ఞాన శాస్త్రాల ప్రాముఖ్యతను చాటిచెప్పేలా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులు, ప్రయోగాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. తమ ప్రతిభాపాటవాలతో విద్యార్థులు చేసిన నూతన ఆవిష్కరణలు వారి మేధోశక్తికి ప్రతిబింబంగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఇటువంటి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరిస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ, ప్రిన్సిపాల్ గీత దేవి, గణిత, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను విజయవంతం చేశారు.




# ఇటు ప్రమాణం..
# అటు అభివృద్ధి ప్రారంభం

ఆదిలాబాద్, డిసెంబర్ 22:ఇచ్చిన మాట మేరకు ప్రమాణ స్వీకారం చేసిన మెదటి రోజే అభివృద్ధి పనులను ప్రారంభించారు మెండోరా సర్పంచ్ కుంట లక్ష్మీ రమేష్. సర్పంచ్ ఎన్నికల్లో గ్రామానికి చెందిన మహిళల సంక్షేమం కొరకు కృషి చేస్తానని చెప్పారు. అందులో భాగంగా మహిళా అభివృద్ధి కొరకు తొలి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. పేర్కొన్న విధంగానే ప్రమాణ స్వీకారం మొదటి రోజు మహిళా భవనం నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఇచ్చిన మాట మేరకు అభివృద్ధి పనులకు భూమి పూజ చెయ్యడం సంతోషంగా ఉందని సర్పంచ్ తెలిపారు.

# సర్పంచ్‌గా జబ్బ సరోజన ప్రమాణ స్వీకారం

అమరావతి, డిసెంబర్ 22:ఏటూరు నాగారం మండలంలోని శివపురం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా జబ్బ సరోజన, ఉప సర్పంచ్‌గా వంగపండ్ల సరిత ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఖంఅూ డైరెక్టర్ వంగపండ్ల రవి హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా పాలకవర్గం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ఖమ్మం, డిసెంబర్ 22: సింగరేణి మత సామరస్యానికి ప్రతీక అని, ఒకరిని ఒకరు గౌరవిస్తూ అన్ని మతాల వారు అన్ని పండుగలను కలిసి జరుపుకునే సంప్రదాయం చాలా గొప్పదని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలెం రాజు అన్నారు. సోమవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం నందు సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న క్రిస్టియన్ సహోదరులందరికీ, సెమీ క్రిస్మస్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఉద్యోగులందరికీ ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏం.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజినీర్ కె.సూర్యనారాయణ రాజు, ఏజీఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహారావు, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, డీజీఎం (ఈ ఎండ్ ఎం) జె.క్రిస్టఫర్,సిబ్బందిపాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి...

**–జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**–ప్రజావాణి కి 17దరఖాస్తులు**



సంగారెడ్డి, డిసెంబర్ 22 (నేటి నిజం ప్రతినిధి) ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత నిచ్చి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పద్మజ రాణిలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని నలు మూలల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు.

అర్జీదారుల నుండి వినతులు స్వీకరిస్తూ,వారితో మాట్లాడి సమస్యలను తెలుసు కున్నారు. సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చొరవ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ సమస్యలపై వచ్చిన వినతులను జాగ్రత్తగా పరిశీలించి, పరిష్కరించ గలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

ప్రజావాణిలో మొత్తం 17 అర్జీలు రాగా, వాటిని సంబంధిత శాఖలకు తగిన చర్యలకు పంపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈ ఓ జానకి రెడ్డి, పి డి, డి ఆర్ డి ఓ జ్యోతి,ఆర్డీవోలు, రెవెన్యూ, పోలీస్,పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్య,హౌసింగ్, వైద్య,ఆరోగ్యం, ఇంజనీరింగ్, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గౌతమ్ మోడల్ స్కూల్ లో ఘనంగా 'మ్యాథ్స్ అండ్ సైన్స్ ఫెయిర్'



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 22:నేటినిజం (ప్రతినిధి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతకు అద్దం పడుతూ, వారి మేధస్సుకు పదును పెట్టేలా వేములవాడలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో సోమవారం నిర్వహించిన 'మ్యాథ్స్ అండ్ సైన్స్ ఫెయిర్' అలరించింది. ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.గణితంలోని క్లిష్టమైన సిద్ధాంతాలను అతి సులభంగా అర్థం చేసుకునేలా విద్యార్థులు రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిత్య జీవితంలో గణితం, విజ్ఞాన శాస్త్రాల ప్రాముఖ్యతను చాటిచెప్పేలా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులు, ప్రయోగాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. తమ ప్రతిభాపాటవాలతో విద్యార్థులు చేసిన నూతన ఆవిష్కరణలు వారి మేధోశక్తికి ప్రతిబింబంగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ..విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఇటువంటి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "గణితం, సైన్స్ అంటే భయం పోగొట్టి, సబ్జెక్టులపై ఆసక్తి పెంచేందుకు ప్రయోగాత్మక విద్య ఎంతో తోడ్పడుతుందని, ఆధునిక యుగంలో గణితం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే సబ్జెక్టుపై పట్టు సాధించాలని ఆమె ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరికిషన్, ప్రీ–ప్రైమరీ ఇంచార్జ్ విజయలక్ష్మి, గణిత, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను విజయవంతం చేశారు.

# కృష్ణవేణి హైస్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 22:నేటినిజం (ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్ లో సోమవారం గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో గణిత మెళుకువలను ప్రదర్శించారు. సంఖ్యా సిద్ధాంతం, అనంత శ్రేణులు, గణిత విశ్లేషణ వంటి రంగాలలో రామానుజన్ చేసిన సిద్ధాంతాలను ప్రాజెక్టుల రూపకల్పన ద్వారా సులువుగా అవలోకనం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలువిద్యార్థుల్లో గణిత శాస్త్రం పట్ల ఆసక్తి, అవగాహన పెంపొందించడానికి దోహద పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంపై పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ సంతోషం వ్యక్తం చేశారు.

# ఒకినవా స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

**– ఇంటర్ స్టేట్ కరాటే పోటీలలో పతకాలు కైవసం**




రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 22:నేటినిజం (ప్రతినిధి): వేములవాడ పట్టణానికి చెందిన ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు పెద్దపెల్లి జిల్లా రామగుండంలో ఆదివారం జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచినట్లు ఫౌండర్ అబ్దుల్ మన్నన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థులు బంగారు వెండి, కాంస్య కుమితే విభాగాలలో సిహెచ్ సూర్య జయచంద్ర, అఖిల్, కటాస్ విభాగంలో రోనిత్ బంగారు, కుమితే కటాస్ విభాగంలో బొడిగె క్రాంతి వెండి, కటాస్, కుమితే విభాగంలో రానా విరాట్ కాంస్య, గ్రిషిత్ కుమార్, జశ్వంత్, విహాన్ కుమార్, రిశ్వంత్ కు కాంస్య పతకాలు సాధించారు.ఈ పోటీలలో జట్టు మేనేజర్లుగా వేములవాడ ఇన్స్ట్రక్టర్స్ కనకరపు రాజశేఖర్, ఎం తిరుపతి పాల్గొన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఒకినావా అకాడమీ గ్రాండ్ మాస్టర్ ఎస్ శ్రీనివాసన్, డిప్యూటీ గ్రాండ్ మాస్టర్లు కె వసంత్ కుమార్, కుమార్, సంపత్ కుమార్, మొండయ్య అభినందించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com